www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G.VENU GOPAL SHARMA

30 YEARS ANNIVERSARY

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు,కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది అడ్రసుకు తెలుపగలరు

ప్రజాదర్బార్ కార్యాలయం
శర్మా కాంప్లెక్స్,మెయిన్ రోడ్డు,ఉప్పల్,హైదరాబాద్

Phone & Fax: 040-27201814, 9440391525
Email:prajadarbar94@gmail.com

సంపుటి : 30, సంచిక : 218 | హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం | THURSDAY, 21 NOVEMBER 2024 | పేజీలు : 12+8, వెల : రూ.4.00

- నీవెంత అభివృద్ధి చేశావో.. నేనెంత చేశానో చర్చిద్దాం
- వేములవాడ రాజన్ననూ మోసం చేసిన కెసిఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందిరి లెక్కలు తీస్తున్నాం... అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కేసీఆర్ ..?


## రుణమాఫీపై చర్చ చేద్దామా ?





**వేములవాడ, ప్రజాదర్బార్ :** ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ...(మిగతా 4లో)

## బస్సును ఢీకొట్టిన ట్రాక్టర్.. ఐదుగురు విద్యార్థులకు గాయాలు



**నాగర్‌కర్నూల్, ప్రజాదర్బార్ :** స్కూల్ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు 20 మంది విద్యార్థులతో స్కూల్‌కు వెళ్తుండగా.. ట్రాక్టర్ ఢీ కొట్టడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహారాష్ట్రలో ప్రశాంతంగా ఎన్నికలు



**ముంబై, ప్రజాదర్బార్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగ నుంది. అయితే, ప్రస్తుతం మహా ఎన్నికలకు పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఓటింగ్ ప్రారంభమై నాలుగు గంటలైనా 20 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. ఉదయం 11 గంటల వరకూ 18.14 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఇక్కడ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకూ 31.37 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

## ట్రక్కులకు నిప్పు పెట్టిన మవోయిస్టులు



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

బైక్‌ను ఢీకొట్టిన బీడబ్ల్యూ కారు

ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టు



4

## కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

- జనవరి 22కి వాయిదా



**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ ...(మిగతా 4లో)



## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

- వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
- కెసిఆర్ కలుపుమొక్క కాదు.. కల్పవృక్షం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**మహబూబ్‌నగర్, ప్రజాదర్బార్ :** సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటూ అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీ(ష్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై ...(మిగతా 4లో)

## వ్యవసాయాభివృద్ధికి చేయూత

- మంత్రి పొంగులేటి వెల్లడి



**ఖమ్మం, ప్రజాదర్బార్ :** వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగుంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటి వరకూ కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. ఎక్కడిక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

# ఫోర్త్ సిటీ... మహేశ్వర నియోజకవర్గ ప్రజల అదృష్టం

### భవిష్యత్ అవసరాల దృష్ట్యా 300 ఫీట్ల రోడ్

### రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం: కే ఎల్ ఆర్



**మహేశ్వరం, నవంబర్ 20 ప్రజాదర్బార్ :** విపక్షాలు అనవసరంగా రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం, ప్రకటనలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో హైదరాబాద్ లో చిన్న రోడ్డు ఉన్నా సరిపోయేది.. ప్రస్తుతం మహానగరంగా మారటంతో రోడ్లు, డ్రెయినేజీ, ట్రాఫిక్ సమస్య పెరిగి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఓ ఆర్ ఆర్ వేసేటప్పుడు ఇదే విపక్షాల విమర్శలు... అంతా పెద్ద రోడ్డు ఎందుకని. కానీ నేడు ఓఆర్ఆర్ మీద వెళ్తున్న వెహికిల్స్ కు ఆ రింగ్ రోడ్డు కూడా సరిపోయే పరిస్థితి లేదని కిచ్చెన్నగారు చెప్పారు. అందుకే ఫోర్త్ సిటీకి భవిష్యత్ అవసరాల దృష్ట్యా 300 ఫీట్ల రోడ్డు వేసి దానిలోని మెట్రో రైలు మార్గం కూడా వేస్తామని కే ఎల్ ఆర్ వివరించారు. ఈ బృహత్ ప్రణాళిక వల్ల రైతులకు, ఇక్కడి ప్రాంత ప్రజలకు ఎంతో మేలు, లాభం చేకూరుతుందని చెప్పారు. కావున ఓఆర్ఆర్ , ఆర్ ఆర్ ఆర్ ఫోర్త్ సిటీ మరో మహానగరం కానుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. సీఎం రేవంత్ రెడ్డి కర్షక ప్రభుత్వంలో ఎలాంటి నష్టం, ఇబ్బందులు ఉండవని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు.

## పాతరెడ్డిపాలెంలో పశు వైద్య శిబిరం



**పినపాక, నవంబర్ 20, ప్రజాదర్బార్:** పినపాక మండల పరిధిలోని పాతరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువుల గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యురాలు ఉజ్వల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం వైద్యాధికారిని వాసంతి, గోపాలమిత్రలు లక్ష్మణరావు, రామ్మోహన్, గోపాలకృష్ణ, సుమన్ ప్రతాప్ రైతులు పాల్గొన్నారు.

## రామన్నగూడలో రేపు (శుక్రవారం)అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం




**చేవెళ్ల నవంబర్ 20 (ప్రజాదర్బార్):** ఈనెల 22న శుక్రవారం గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, రామన్నగూడ గ్రామంలో జరగనుంది. ఈ మహా పడిపూజ కార్య క్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్టు కన్నె స్వామి పెద్దోళ్ల దయాకర్ దంపతులు తెలిపారు. మాల ధరించిన ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు బిక్ష స్వీకరించాలని కోరారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గోన్న నాయకులు



**యాదాద్రి(బీబీనగర్)నవంబర్ 20(ప్రజాదర్బార్)** బీబీనగర్ పట్టణ కేంద్రానికి చెందిన పింగళన్నా సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగళ్ రెడ్డిలు పట్టణ నాయకులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న సేన అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, కాసుల ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, నారగోని మహేష్ గౌడ్, సామల వేణు, సత్తయ్య గౌడ్, పింగళన్నా సేవాదళ్ అధ్యక్షులు ఎండి మొయిన్, నెల్లుట్ల సుధాకర్, తుమ్మల నరసింహారెడ్డి, కొయ్య రమేష్, పంజాల ప్రసాద్, పంజాల యాదగిరి, వెంకటేష్, కాసుల మహేష్ గౌడ్, రెడ్డబోయిన మహేష్, కాసుల అజయ్ కుమార్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

### ప్రగతి మత్స్యకార్మిక సేవాసమితి అధ్యక్షుడు శ్రీనివాస్



**జిల్లాప్రతినిధి పెద్దపల్లి, నవంబర్20(ప్రజాదర్బార్):** ప్రపంచ మత్స్యకార్మిక దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ప్రగతి మత్స్యకార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తెం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నవంబర్ 21న గ్రామగ్రామాన మత్స్యకార్మిక జెండా ఆవిష్కరించాలని మత్స్యకార్మిక సహకార సంఘాల అధ్యక్షులను కోరారు. ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పెద్దఎత్తున వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

# నవంబర్ 23న మాదిగల ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం చేయండి

### చింత వినయ్ బాబు జిల్లా కోఆర్డినేటర్ & ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు

**ప్రజాదర్బార్ /ప్రతినిధి సూర్యాపేట:** ఈనెల 23న ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ పట్టణంలోని మాదిగల ఆత్మీయ సమ్మేళనం సభ జరగబోతున్నందున ఈ మాదిగల ఆత్మీయ సమ్మేళన సభకి వేలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయవల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ మీద మాదిగ జాతి మీద ఉన్నదని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించ వలసిన విషయం అని అన్నారు ఉమ్మడినల్గొండ జిల్లా కేంద్రం లో జరిగే ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్రం నుండి మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు ప్రొఫెసర్ కాసిం సార్ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఏఐసీసీ మెంబర్ సంపత్ కుమార్ ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ హొదాల్లో ప్రజా ప్రతినిదులు మేధావులు కవులు గాయకులు కళాకారులు వస్తున్నందు వలన వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు సూర్యాపేట నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అన్ని అనుబంధ సంఘాలతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పెద్దలు గౌరవనీయులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, నియోజకవర్గం కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి మాదిగ, నియోజకవర్గ ఇన్చార్జ్ ములకలపల్లి రవి మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు చింత సతీష్ మాదిగ, రాష్ట్ర నాయకులు కనుకుంట్ల వెంకన్న మాదిగ, బత్తుల వెంకన్న, ఎం ఈ ఎఫ్ సీనియర్ నాయకులు కోడి వెంకటయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్ మాదిగ, సూర్యాపేట రూరల్ మండలం అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ, ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, చివ్వెంలా మండల అధ్యక్షులు సిరిపంగి నవీన్ మాదిగ,



ఆత్మకూర్ (ఎస్) ఎం ఎస్ పి అధ్యక్షులు వీరమల్ల నవీన్ మాదిగ, చివ్వెంలా ఎం ఎస్ పి అధ్యక్షులు చెరుకుపల్లి కిరణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శులు మోలుగురి రాజు మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకురాలు శ్రీలత చౌదరి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింత మధు మాదిగ, సూర్యాపేట టౌన్ ఎం ఎస్ పి నాయకులు దైద శ్రీను మాదిగ, మండల అధికార ప్రతినిధి కాటేపెల్లి సందీప్ మాదిగ, పంతం లింగయ్య మాదిగ, మిరియాల చిన్ని మాదిగ, ఆదిముల్లా మోహన్ మాదిగ, పిడమర్తి శీను మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు చింత సాంబయ్య మిద్దె సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్నను దర్శించుకున్న సిఎం రేవంత్ రెడ్డి





**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, నవంబర్ 20, ప్రజాదర్బార్ ప్రతినిధి :** అతిపెద్ద శైవ క్షేత్రంగా విరజిల్లుతున్న వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. సీఎం వేములవాడ పర్యటనలో భాగంగా ఉదయం 10:55 గంటలకు గుడి చెరువు కట్ట పైన ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీ.పి.సి.సి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో కలిసి చేరుకున్న సీఎంకు హెలిప్యాడ్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం , కవంపల్లి సత్యనారాయణ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్,డి.జి.పి జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం దర్శనంలో భాగంగా ఆలయ ప్రాంగణంలోనికి చేరుకున్న ఆయనకు ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సీఎం రేవంత్ రూ. 76కోట్లతో చేపట్టనున్న దర్మగుండంతో పాటు ఆలయ విస్తరణ పనులకు భూమిపూజ చేసి, అభివృద్ధి ప్రణాళికల డిజైన్ మ్యాప్ లను పరిశీలించి, స్థపతి, ఆర్కిటెక్ట్ లతో చర్చించి పలు సూచనలు చేశారు. అక్కడి నుండి నేరుగా ఆలయ ప్రధాన ద్వారమైన తూర్పు రాజగోపురం నుండి 11:55గంటలకు లోపలికి చేరుకున్నారు.

ఈ క్రమంలో ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కోడె మొక్కులు, ఇతర ఆలయం వద్ద మొక్కులు చెల్లించుకున్న సీఎం ధ్వజ స్తంభానికి మొక్కి 12 గంటలకు ఆలయ గర్భగుడిలోనికి చేరుకుని ముందుగా శ్రీ లక్ష్మి గణపతి స్వామివారిని వద్ద పూజలు నిర్వహించి, అర్చన చేయించుకుని, నందిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ అద్దాల మండపం లో ఆలయ అర్చకులు సీఎం కు ఆశీర్వచనం గావించగా దేవాదాయ శాఖ తరపున కమిషనర్ శ్రీధర్ శాలువాతో సత్కరించారు.



దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ పట్టువస్త్రాలు అందజేశారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం అందించగా, ఆలయ ఈవో వినోద్ రెడ్డి లడ్డు ప్రసాదాలు అందజేశారు. తదనంతరం బయటకు వచ్చిన సీఎం సభ ప్రాంగణానికి బయలుదేరారు.

# భద్రకాళీ మాతను దర్శించుకున్న పులిమామిడి రాజు

### -వరంగల్ భద్రకాళీ మాతను తన మిత్ర బృందంతో కలిసి దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు





**ప్రజాదర్బార్, నవంబర్ 19(సంగారెడ్డి)** వరంగల్ పట్టణంలోని శ్రీ శక్తి స్వరూపిణి అయిన శ్రీ భద్రకాళీ అమ్మవారిని కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తన మిత్రబృందంతో కలిసి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు నిర్వహించారు. కార్తీకమాసం అనేది అత్యంత పవిత్ర మాసమని ఇట్టి సందర్భంగా పులి మామిడి రాజు అన్నారు. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుందని, కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని, కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనమని, అందుకే కార్తీక మాసము అత్యంత పవిత్రమైనదని, చాలామంది భక్తులు శివాలయాలకు మరియు పవిత్రమైనటువంటి దేవస్థానాలకు వెళ్లి నియమ నిష్టలతో నది స్నానమాచరించి ప్రాతః కాల సమయంలో కానీ, సంధ్యా దీప సమయంలో కానీ దేవాలయ ఆలయ ప్రాంగణం నందు దీపాలను వెలిగించి ఆ కాంతి వెలుగులలో ఆ భగవంతున్ని ప్రార్థించినట్లయితే తమ యొక్క ఇష్ట కోరికలు నెరవేరుతాయని ఈ సందర్భంగా పులిమామిడి రాజు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ మరియు చిరకాల మిత్రులు మహేష్ కుమార్ గౌడ్, సతీష్ కుమార్ గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు.

# దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, నవంబర్ 20:** కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి, ఈ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన రాజగోపుర శిఖర కలశ స్తంభన పూజా మహోత్సవానికి ఎమ్మెల్యే కెపి .వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పురాతన కాలంలో దేవాలయాల నిర్మాణంలో వేద పండితులు అనేక శక్తులతో స్వామివారిని ప్రతిష్టాపన చేయడం వలన ఆ పరిసర ప్రాంతాలు కూడా శక్తివంతమవుతాయని, తద్వారా మనము దేవాలయాలను సందర్శించినప్పుడు తెలియని శాంతన, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. కొంపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్ డప్పు కిరణ్, సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ బూర్గుబావి



సత్యనారాయణ, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ధాన్యం సేకరణలో ఏటా దగా !

ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుమతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగు బడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానం అవలంబించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రజాస్వామ్యంలో న్యాయం కోసం పోరాడే వ్యక్తులను నిర్బంధించడం న్యాయమా

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబల్ నాయక్**

**షాద్ నగర్ రసోయ్ హెూటల్లో రాంబల్ నాయక్,చందర్ నాయక్ తదితరుల అరెస్ట్**

**"చలో లగచర్ల" సందర్భంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**షాద్ నగర్ పోలీసుల అదుపులో పలువురు గిరిజన నాయకులు**



**షాద్ నగర్ 20 నవంబరు (ప్రజాదర్బార్):-** పోలీసులను అడ్డం పెట్టుకొని ఎన్ని రోజులు అక్రమ నిర్బంధాలను చేస్తారని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాంబల్ నాయక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బుధవారం ఉదయం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని రసోయ్ హెూటల్ వద్ద ఉన్న రాంబల్ నాయక్, విస్లావత్ చందర్ నాయక్ తదితరులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం చలో లగచర్ల కార్యక్రమం సందర్భంగా ప్రజా సంఘాలకు రాంబల్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ తరఫున పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులు రాంబల్ నాయక్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ స్థానిక మీడియాతో మాట్లాడారు. న్యాయం కోసం గొంతెత్తుతున్న ప్రజాసంఘాలను నిర్బంధించడం ప్రజాపాలన ఎలా అవుతుందని...? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మీడియా ముఖంగా ప్రశ్నించారు. లగచర్ల రోటిబండ తాండ భూములను లాక్కో వద్దని న్యాయపోరాటం చేస్తున్న తమను పోలీసులతో అక్రమ అరెస్టులు నిర్బంధాలు చేయడం తగదని హెచ్చరించారు. ఇప్పటికే ఢిల్లీ నుండి ఢిల్లీలో జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ అదేవిధంగా తదితర కేంద్ర వర్గాలను కలుసుకున్నామని న్యాయం కోసం పోరాడుతుంటే ప్రభుత్వం ప్రజా పాలన పేరిట ప్రజాసంఘాల నాయకులను నిర్బంధించడం అవివేకం అని అన్నారు. లగచర్ల భూములను లాక్కోకుండా ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టబోతుందని ప్రభుత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో లిలక్ష్మణ్ నాయక్, చందు నాయక్,జే.లింబ్య నాయక్, బిక్నాథ్ నాయక్,జె.రాజు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ కేశంపేట మండల అధ్యక్షులు, అయోధ్య శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి జగన్ నాయక, మోహన్, బాబు, రాజేందర్, అంబదాస్, భోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**22న జరిగే మహిళా సమాఖ్య జిల్లా మహాసభను జయప్రదం చేయాలి-సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్**




**ప్రజాదర్బార్,నవంబర్ 20(సదాశివపేట-సంగారెడ్డి)** ఈనెల 22న సదాశివపేటలో జరిగే మహిళా సమాఖ్య జిల్లా మహాసభను ఎక్కువ సంకలో మహిళలు హాజరై సభను జయప్రదం చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాల్ పిలుపునిచ్చారు ఈరోజు మహిళా సమాఖ్య ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమాసానికి ఆయన ముఖ్యఅతిథిగాహాజరై పై విధంగా పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగా లన్నారు వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో 33% రిజర్వేషన్ రిజర్వేషన్లు అమలుపై కేంద్రంతో పోడాలన్నారు చట్టసభల్లో 50 శాతం మహిళలు రిజర్వేషన్లు అమల ఏవిధంగా పోరాడు సాధించుకోవాలన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మి, సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద, బుజ్జమ్మ, యాదమ్మ, కళావతి, శంకరప్పా, ముంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల ఆణిముత్యం

**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 20(ప్రజా దర్బార్) :** మండల కేంద్రమైన ముధోల్ లోని సాంఘిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలకు చెందిన ఎం. బాలరాజు అనే విద్యార్థి జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చల్లా నర్సింహా రెడ్డి తెలిపారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్. టి. ఆర్. స్టేడియంలో ఇటీవల జరిగిన బేస్ బాల్ పోటిల్లో తన ప్రతిభను చాటాడు.జాతీయ స్థాయి పోటీలు డిసెంబర్ 2 నుండి 6 వరకు న్యూ ఢిల్లీలో జరగనున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున తమ విద్యార్థి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దేవోజీ శ్రీకాంత్, సంజీవ్,ఉపాధ్యాయులు షిందే లక్ష్మణ్, వెంకటేష్, సురేష్ విద్యార్థిని అభినందించారు.రాబోయే పోటీలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు వన్నె తెచ్చి, విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.






## ప్రజా పాలనపై ప్రచారం

**బెజ్జూరు, నవంబర్ 21 (ప్రజాదర్బార్)** మండల కేంద్రంతోపాటు పాపన్నపేట గ్రామంలో ప్రజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం కళాయాత్ర బృందం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 కు గ్యాస్, ఉచిత విద్యుత్తు, రుణమాఫీ, స్వయం సహాయక సంఘాలకు నిధులతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పాటలు, ఉపన్యాసాలతో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ భీమ్లా నాయక్, పంచాయతీ కార్యదర్శులు తుకారాం, హరీష్, గ్రామపంచాయతీ సిబ్బంది వసంత్, రంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాల నవంబర్ 20 (ప్రజాదర్బార్ ప్రతినిధి)** బుధవారం రోజున సారంగాపూర్ మండల కేంద్రంలో పాటు కొనపూరు లక్మిదేవిపల్లి రేచపల్లి గణేష్ పల్లి గ్రామంలో ఫ్యాక్స్ మరియు ఐకెపి సెంటర్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి సెంటర్ వారిగా సెంటర్లలో ట్యాబ్ డాటా ఎంట్రీ చేస్తున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల కొనుగోలు ప్రక్రియని ట్యాబ్ డేటా ఎంట్రీ పూర్తి స్థాయిలో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, జగిత్యాల ఆర్డిఓ మధు సూదన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో సివిల్స్ సప్లై, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లగచర్లలో భాధిత రైతులకు అండగా నిలుస్తాము

**రేపు వామపక్ష నాయకుల లగచర్ల పర్యటన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**ప్రజాదర్బార్/ ప్రతినిధి సూర్యాపేట:** వికారాబాద్ జిల్లా లగచర్ల లో ఫార్మాకంపెని ఏర్పాటు కోసం నిర్బంధం చేసి రైతుల నుండి భూముల సేకరణ చేయడం సరికాదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మనేని వీరభద్రం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన (సిపిఎం జిల్లా కార్యాలయం)లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, రేపు గురువారం నాడు సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమక్రసీ, ప్రజా పంథా, ఇతర వామపక్ష పార్టీలతో కలిసి లగచర్లకు వెళ్లి భాధిత రైతులను పరామర్శ చేస్తామని అన్నారు. రైతుల సమస్యలు తెలుసుకుని ముఖ్యమంత్రితో మాట్లాడతామని అన్నారు. గతంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వద్ద ఫార్మా సిటి ఏర్పాటు కోసం భూసేకరణ చేసినప్పుడు కూడ అక్కడి రైతులు వ్యతిరేకించారని అన్నారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టం అమలు చేయకుండా రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసిందని ఆయన అన్నారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన పదేళ్ల కాలంలో చట్టాలను ఉల్లంఘించి భూసేకరణ చేశారని, ఇప్పుడు కెటిఆర్ రైతుల పక్షాన మాట్లాడడం విడ్డూరంగా వుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే బిఆర్ ఎస్‌కు బలం చేకూరుతుందని అన్నారు. లగచర్లలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయలేదని అన్నారు. గిరిజల తండాలకు నాయకులు వెళ్లకుండా ముళ్ల కంచెలు వేసి, పోలీసు బందోబస్తు పెట్టి ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్య వ్యవస్థ కు హానికరమని ఆయన అన్నారు.



జిల్లా అధికారులపై దాడులు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు... ప్రభుత్వ విధానాలను అధికారులు అమలు చేస్తారని, వారిపై దాడులు చేయడం మంచిపద్ధతి కాదని అన్నారు. మూసి నదిలో ఫార్మా కంపెనిల నుండి వచ్చే విషపదార్థాలు కలుస్తున్నాయని, ఫార్మా కంపెనీల వ్యర్థాలు మూసిలో కలవకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ అహంకార పూరిత, ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓటేసారని, కాబట్టి కాంగ్రెస్ పార్టీ విధానాలు ప్రజాస్వామ్య బద్ధంగా వుండాలని ఆయన అన్నారు. లౌకికి వాదాన్ని బలోపేతం చేయడానికి, బిజెపి అనుసరించే మతోన్మాద విధానాలపై తమ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్ధాల నోటికి మొక్కాలి. అబద్ధాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్‌ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.

## అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కేసీఆర్ ?

ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రక్కులకు నిప్పు పెట్టిన మవోయిస్టులు

**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**
జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహార్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**చెన్నై, ప్రజాదర్బార్ :** ఓ బీఎండబ్ల్యూ కారు బైక్‌ను ఢీ కొట్టి కొట్టడంతో ఓ వీడియో జర్నలిస్ట్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి తమిళనాడు చెన్నైలో చోటుచేసుకుంది. పాండి బజార్‌కు చెందిన ప్రదీప్ కుమార్.. ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్‌లో కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు. పార్ట్‌టైమ్‌గా రాత్రి సమయంలో ర్యాపిడో డ్రైవర్‌గానూ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి రైడ్‌లో ఉన్న సమయంలో అతడి బైక్‌ను మధురవాయల్ తాంబరం ఎలివేటెడ్ బైపాస్‌పై వేగంగా వెళు తున్న బీఎండబ్ల్యూ కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. అనంతరం అలాగే వంద మీటర్ల వరకూ ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ప్రదీప్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. అక్కడ పూర్తిగా ధ్వంసమైన బైక్‌ను గుర్తించారు. ప్రమాదం జరిగిన వంద మీటర్ల దూరంలో కుమార్ డెడ్‌బాడీని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యేను అభినందించిన మంత్రి



**నిజాంసాగర్ (జుక్కల్) నవంబర్ 20, ప్రజాదర్బార్:**
మద్నూర్ మండల కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, నియోజకవర్గ నాయకులు, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని బుధవారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లను ఎంపిక చేసిన విధానాన్ని ఎమ్మెల్యే మంత్రికి వివరించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఇంటర్వ్యూ పద్ధతిలో ఎఎంసి పాలకవర్గంను ఎంపిక చేశామని తెలిపారు. మండల అధ్యక్షులు ,సీనియర్ నాయకుల సమక్షంలో ఆశావాహులందరిని విడి విడిగా కొన్ని ప్రశ్నలతో ఇంటర్వ్యూలు చేశామని తెలిపారు. ఎవరైతే సరైన సమాధానాలు చెప్పి ఎక్కువ మార్కులు సాధించిన వారినే చైర్మన్ లు గా ఎంపిక చేశామని మంత్రి కి వివరించారు. జుక్కల్ నియోజకవర్గం చరిత్రలో ఎన్నడు లేని విధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిర్వహించామని చెప్పారు. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ను మంత్రి ని పరిచయం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన సౌజన్య ఉన్నత విద్యావంతురాలు అని, ఇంటర్వ్యూ విధానాన్ని అమలు చేసినందుకు ఈ పదవికి అర్హత సాధించిందని చెప్పారు. చైర్మన్ వైస్ చైర్మన్ లను మంత్రి అభినందిస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు.నూతన విధానంలో ఎఎంసి చైర్మన్ ల ఎంపిక చేపట్టిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ సింగల్ విండో చైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీ ఎంపీపీ రాంపటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మండ్లు స్వామి,విఠల్ గురూజీ,రమేష్ దేశాయ్, మోయిన్ పటేల్,బస్వంత్ పటేల్, సాయి పటేల్,ఆముల్ షిండే,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయం భారి విరాళం

### రూ,10 లక్షలు విరాళం అందజేసిన కృష్ణ కుమార్ బ్రదర్స్



**కొత్తూరు,నవంబర్ 20 (ప్రజా దర్బార్):**
అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం నిమిత్తం ప్రముఖ వ్యాపారవేత్త కృష్ణ కుమార్ బ్రదర్స్,(శివ శక్తి స్టీల్ అల్లయిస్ ఇండస్ట్రీస్,వీర్లపల్లి)అధినేత భారీ విరాళం అందజేశారు. బుధవారం ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపార వేత్తలు నవనీత్,సునీల్ లు మాట్లాడుతూ నందిగామ మండలం లోని అయ్యప్ప స్వామి దేవాలయం పునర్నిర్మాణం నిమిత్తం రూ,10 లక్షలు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణంలో భాగంగా తమ వంతు విరాళం అంద చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఆర్థికంగా పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం సహకారం అందజేసినట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలో దేవాలయాల నిర్మాణంలో భాగంగా తమ వంతు సహకారం అందజేసినట్లు వారు అన్నారు. అనంతరం శ్రీ శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి చేతుల మీదుగా శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించారు.షాద్ నగర్ శాసనసభ సభ్యులు వీర్లపల్లి శంకర్ చొరవతో విరాళం అందజేసినందుకు నందిగామ అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ జిల్లెళ్ల బాల్ రెడ్డి, బాతుక లక్ష్మయ్య యాదవ్ స్వామి, బంటారం దర్శన్ గౌడ్ స్వామి,వావిలాల హరి జీవన్ స్వామి,వంకాయల రాంరెడ్డి, పాలకొండ చంద్రశేఖర్ గౌడ్, సట్టి నవాజ్ రెడ్డి స్వామి,చిందం నర్సింహ,దేపల్లి కుమార్ గౌడ్,కొమ్ము కృష్ణ,జంగ నర్సింలు,తుమ్మల నరసింహులు యాదవ్,నర్సింహులు గౌడ్, బాంట్రపు జంగయ్య స్వామి, గౌడ్,చించేటి కృష్ణ గౌడ్,బి,కృష్ణ యాదవ్,వడ్ల రమేష్ చారి స్వామి,నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రూ.50వేలు అందజేసిన సూక్యా నాయక్..**

పునర్ నిర్మాణం లో ఉన్న నందిగామ అయ్యప్పస్వామి దేవాలయం కు నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన సూక్యా నాయక్ రూ,50 వేల విరాళం శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి కి అందజేశారు. సూక్యా నాయక్ ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సత్తయ్య స్వామి, గోపాల్ యాదవ్ స్వామి,శ్రీకాంత్ స్వామి,డిక్షిత్ స్వామి, రమేష్ స్వామి లు వున్నారు.



# నూతన గృహప్రవేశానికి పులిమామిడి రాజుకు ఆహ్వానం

### కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుకు ఆహ్వాన పత్రికను అందజేసిన బోయిని రమేష్ దంపతులు



**ప్రజాదర్బార్, నవంబర్ 20(సదాశివపేట-సంగారెడ్డి)**
రవి ముదిరాజ్ దంపతులు ఝరాసంఘం మండలం, జొన్నాడ గ్రామంలో నిర్మించిన నూతన గృహప్రవేశ ఆహ్వాన పత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును తన నివాసంలో కలిసి వారికి ఈ రోజు అందజేశారు. అదేవిధంగా మా చిరంజీవులు జగదీశ్వర్ మరియు జగదాంబలకు నూతన వస్త్రాలంకరణ మహోత్సవం (పుట్టు పంచెలు కార్యక్రమం) సోమవారము రోజున జరుపబడునని, ఈ కార్యక్రమానికి పులిమామిడి రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించి, మా చిన్నారులను ఆశీర్వదించగలరని పులిమామిడి రాజును కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండాపురం నర్సింలు, రాములు, జనార్ధన్, నరసింహా, ప్రశాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.

# డివిజన్లో పలు అభివృద్ధి పనులకే కార్పొరేటర్ కృషి



**వినాయక్ నగర్, నవంబర్ 20 (ప్రజాదర్బార్ )**
వినాయక నగర్ డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకై కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పలు విధాలుగా తమ వంతు కృషి చేస్తున్నారు. బుధవారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ని స్థానిక వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కలిశారు. సీసీ కెమెరాలు, హిందూ స్మశాన వాటికను వైకుంఠధామంగా అభివృద్ధి చేయడం వంటి అభివృద్ధి పనులకు ఎంపీ స్థానిక అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని ఆమె అభ్యర్థించారు. వాజ్పేయి నగర్ లో రైల్వే గేట్ వద్ద వంతెన నిర్మాణం కొరకు ఎంపీ ప్రయత్నంతో మొత్తం వ్యయం కేంద్ర ప్రభుత్వం పెట్టుటకు ముందుకు వచ్చినందువల్ల, త్వరలోనే ఆ పని మొదలు పెట్టాలని ఆమె కోరారు. ప్రతి పది నిమిషాలకు గేట్లు మూసి వేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల నుండి బడ్జెట్ అంశంలో జోక్యం చేసుకోవాలని ఆమె తెలిపారు. అంతేకాకుండా వినాయక నగర్ డివిజన్ పరిధిలోని బందరును అభివృద్ధి చేయాలని ఆమె కోరారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ TEAM SPIRIT 2024-25 మండల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు కార్పొరేటర్ మెడల్స్, షీల్డ్ లను బహుకరించారు. ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ ని శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారని స్పోర్ట్స్ మీట్ యొక్క ముఖ్య ఉద్దేశం అదే అన్నారు. కష్టపడి చదివి తల్లితండ్రుల కలలు నిజం చేయాలని రాష్ట్రానికి తల్లితండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ లెవెల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ మారోజు ఆచార్య, శ్రీనివాస్ శంకర్, అబ్దుల్ రెహ్మాన్, డాక్టర్ అనిల్ కుమార్, లయన్ డాక్టర్ వెంకటేశ్వరావు, పవన్ కుమార్, ఎన్ ఎస్ రావు, భీష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, చైతన్య, త్రిమూర్తులు మరియు తదితర స్కూల్ టీచర్స్ & స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి



## ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

### ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్

**వైరా/ కారేపల్లి ప్రజా దర్బార్ నవంబర్ 20**
రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి అడ్డు అదుపూ లేకుండా, తారాస్థాయికి చేరిందని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ వి రాకేష్ అన్నారు. పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి మండలం లోని టేకులగూడెం గ్రామంలో వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి మూలంగా 3 నుండి 4 శాతం ప్రజలు పేదలుగా మారుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు. అయినా పాలకులకు ఏమి పట్టడం లేదన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. దయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ పి.వై.ఎల్ మండల కార్యదర్శి కనకరాజు, నాయకులు అశోక్, సందీప్, జ్యోతి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ లోగల పిజేఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి మండల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ TEAM SPIRIT 2024-25 మండల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు కార్పొరేటర్ మెడల్స్, షీల్డ్ లను బహుకరించారు. ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ ని



శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారని స్పోర్ట్స్ మీట్ యొక్క ముఖ్య ఉద్దేశం అదే అన్నారు. కష్టపడి చదివి తల్లితండ్రుల కలలు నిజం చేయాలని రాష్ట్రానికి తల్లితండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల్ లెవెల్ రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ కరెస్పాండంట్స్ మారోజు ఆచార్య, శ్రీనివాస్ శంకర్, అబ్దుల్ రెహ్మాన్, డాక్టర్ అనిల్ కుమార్, లయన్ డాక్టర్ వెంకటేశ్వరావు, పవన్ కుమార్, ఎన్ ఎస్ రావు, భీష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇక్బాల్, చైతన్య, త్రిమూర్తులు మరియు తదితర స్కూల్ టీచర్స్ %ఽ% స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం విజ్ఞానానికి నిలయం

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

### ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్20(ప్రజాదర్బార్)**
గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, గ్రంథాలయాల అభివృద్ధి కోసం పాటుపడతానని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల జిల్లా స్థాయి ముగింపు కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిధిగా తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించగా,పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం పట్నం మహేందర్ రెడ్డి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... గ్రంథాలయాల్లో పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల ను ఉపయోగించుకుని విజ్ఞానవంతులవ్వాలని సూచించారు.ప్రతి మండల కేంద్రంలోనూ గ్రంథాలయాలను ఏర్పాటు చేద్దామన్నారు. వికారాబాద్ జిల్లాలోని 17 గ్రంథాలయా లలో 3 లక్షల పదివేల పుస్తకాలు ఉన్నాయని గుర్తు చేశారు.వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో అధ్యయనం చేసిన ఎంతోమంది మేధావులుగా పెద్ద ఉద్యోగస్తులుగా ఎదిగారని అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ లతో కలిసి జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి నిధులను సమకూరుస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు గ్రంథాలయాలను సందర్శించడం, పుస్తక పఠనం పైన అవగాహన కల్పించి వారు అలవాటు పడేలా చూడాలని వివరించారు.దేశ చరిత్ర గతితో పాటు, రాష్ట్ర చరిత్ర గతిని గ్రంథాలయ ఉద్యమం మార్చివేసిందన్నారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సేరి రాజేష్ రెడ్డి మాట్లాడుతూ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,అసెంబ్లీ స్పీకర్ ప్రత్యేక చొరవతో లైబ్రరీ అభివృద్ధి చేస్తామని అన్నారు.ప్రతి లైబ్రరీలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అనంతరం విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ సురేష్ , వికారాబాద్ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,నాయకులు ముత్తాహర్ షరీఫ్ తదితరులు ఉన్నారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి

## బిఆర్ఎస్ యువనాయకుడు గణపతి రాథోడ్



**ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 20(ప్రజా దర్బార్):**
యువత రాజకీయాల్లో ముందుండాలని బిఆర్ఎస్ యువ నాయకులు గణపతి రాథోడ్ సూచించారు.రానున్న స్థానిక ఎన్నికల్లో తన స్వగ్రామం ముధోల్ మండలంలోని విట్టొలి తండా గ్రామం నుండి సర్పంచ్ బరిలో ఉండనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్నానని పేర్కొన్నారు. అనునిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసానని రాబోయే రోజుల్లో సైతం ప్రజలకు అందుబాటులో ఉండి, నిస్వార్థంతో సేవలందిస్తానని, వెల్లడించారు. ప్రజలు అభివృద్ధి చేసే నాయకులను ముఖ్యంగా యువకులను సుశక్తులను ఎన్నుకోవాలన్నారు.గతంలో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు గ్రామాభివృద్ధి చేయకుండా స్వలాభం కోసమే పాటుపడ్డారని ఎద్దేవచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి గ్రామంలో శాశ్వత గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటు కాకపోవడానికి గత సర్పంచ్ లే కారణమని వాపోయారు. గ్రామంలో తాగునీటి సమస్య, విద్యా, రోడ్లు చాలా సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ప్రజలు తనను రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు తనను ఆశీర్వదించినట్లయితే అన్ని విధాలుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# డివిజన్ అభివృద్ధి కోసం జోనల్ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్ నవంబర్ 20 (ప్రజా దర్బార్):**
అల్వాల్ సర్కిల్ ఆల్వాల్ 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్ (ఐఏఎస్) ను ఆయన కార్యాలయంలో కలిశారు. అల్వాల్ డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై ఆయనతో చర్చించారు. అదేవిధంగా డివిజన్ లోని పలు కాలనీలలో సీసీ రోడ్లు, బాక్స్ డ్రెయిన్, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల సుందరీకరణ, శ్మశాన వాటికల అభివృద్ధికి నిధుల మంజూరుకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సాజిద్, యాదగిరి, తదితరులు ఉన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా ..

## కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**అల్వాల్, నవంబర్ 20 (ప్రజాదర్బార్):**
డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని మచ్చ బొల్లారం కార్పోరేటర్ రాజ్ జితేందర్ నాథ్ పేర్కొన్నారు. మంగళవారం జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసి అభివృద్ధి సమస్యలపై కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి భరత్ నగర్ లో యుజిడి, మరియు వాటర్ పైప్ లైన్‌లు పూర్తయిన పలు కాలనీలలో సీసీ రోడ్ లు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పారిశుధ్యంతో పాటు వివిధ అంశాలపై చర్చించారు. సమస్యలు పై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అంగీకరించారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రానగర్‌లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**అల్వాల్, నవంబర్ 20 (ప్రజాదర్బార్):**
అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ పరిధి ఇంద్రానగర్ కాలనీ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేసారు. ఈ ఈ సందర్భంగా ఆమె చేసిన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి 135 డివిజన్ వెంకటాపురం కాంటెస్టడ్ కార్పొరేటర్ టిఎన్ సంజీవ్ కుమార్, రాష్ట్ర ఓబిసి నాయకుడు చిత్రాల సంతోష్ సాగర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడ్వకేట్ కన్వీనర్ రేవంత్ నాయుడు, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నందకుమార్, శివకుమార్, సాయికుమార్, సుధాకర్, సంజీవ్ వంజర, మల్లేష్ యాదవ్, (శివానగర్ సాయి) సురేష్, రాజకుమార్ , సలావుద్దీన్, ఎండి పాషా, అంజద్, రవుఫ్, సద్దాం, రాము, ఉదయ్, ప్రదీప్ కుమార్, సందీప్ సాగర్, ఇంద్రానగర్ లేబర్ అసోసియేషన్ సభ్యులు గోపాల్, లక్ష్మణ్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లెడ నుండి గుట్రాజ్‌పల్లి వరకు 4 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



**జగిత్యాల నవంబరు 20 (ప్రజాదర్బార్ ప్రతినిధి)**
జగిత్యాల రూరల్ మండలం లోని కల్లెడ నుండి లక్ష్మీపూర్ గుట్రాజ్ పల్లె వరకు కొనసాగుతున్న బ్రిడ్జి పనులను బుధవారం రోజున కలెక్టర్ ఉన్నతాధికారులతో పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ త్వరితగతిన బ్రిడ్జి రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమములో, ఆర్డీవో, మధు సుధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సార పట్టివేత



**టేకులపల్లి, నవంబర్13, ప్రజాదర్బార్:**
టేకులపల్లి మండలంలోని మద్రాస్ తండా గ్రామంలో నాటు సారాను బుధవారం టేకులపల్లి పోలీసులు పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్రాస్ తండా గ్రామానికి చెందిన బానోత్ రాంబాబు ఇంటిలో తనిఖీ నిర్వహించగా 2.5లీటర్ల నాటు సార దొరికిందని, దానిని స్వాధీనం చేసుకొని నిందితుడి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్..



**జహీరాబాద్, నవంబర్ 20, ప్రజాదర్బార్:**
సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన బుధవారం నాడు పట్టణ పురపాలక సంఘ పరిధిలోగల పస్తాపూర్ గ్రామంలో ఎస్.వి.కన్వెన్షన్ లో ఝరాసంఘం మండలం దేవరంపల్లీ వాస్తవ్యులు పట్లోళ్ళ.మల్లన్న పటేల్ తనయుడు అరవింద్ కుమార్ నిహారిక వివాహ వేడుకకు హాజరైవధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ఈకార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్.కాంగ్రెస్ యన్.యస్.యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా జాయ్‌లో పాల్గొన్న ఎస్‌టీపీఐ

**హైదరాబాద్, నవంబర్ 20 (ప్రజా దర్బార్) :**
ఎంటర్‌టైన్‌మెంట్ స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి ఇంక్యుబేషన్ భాగస్వామిగా ఇండియా జాయ్ ఈవెంట్‌లో ఇంక్యుబేషన్ భాగస్వామిగా సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా(ఎస్‌టీపీఐ) పాల్గొన్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ గేమింగ్, వీఎఫ్ఎక్స్, యానిమేషన్, ఫిల్మ్, ఈ-స్పోర్ట్స్, కామిక్స్ రంగాల్లోని అత్యుత్తమ టెక్ స్టార్టప్‌లను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి ఇండియా జాయ్ ఒక వేదికను అందించిందన్నారు. ఇండియా జోయ్ లోని ఎస్‌టీపీఐ సయూజ్ కమ్యూనిటీ స్టార్టప్ పెవిలియన్ కార్యకలాపాలకు కేంద్రంగా మారిందన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిత..!!



**తల్లాడ, నవంబర్ 20 (ప్రజాదర్బార్) :**
మండలం మంగాపురం గ్రామంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్.. ఆదేశాల మేరకు మరియు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్. ఆదేశాల మేరకు మంగాపురం గ్రామంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం మంగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పేదల వైద్య ఖర్చుల నిమిత్తం ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటూ. దుర్గిదేవర నరసింహారావు. కుంచం రామారావు. గాదె వేణు కోలాటం రామరాజు. అమర్లపూడి ప్రసాద్. అమర్లపూడి కృష్ణమూర్తి అమర్లపూడి రమేష్ అమర్లపూడి ప్రేమ రాజు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సిఎస్ఐ చర్చి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం

**తుంగతుర్తి (ప్రజాదర్బార్) :**
మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన స్థానిక సిఎస్ఐ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాస్టర్లు సంఘస్థల సమక్షంలో నిర్వహించిన చర్చి ప్రారంభం చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏసుప్రభు అనుగ్రహంతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గ్రామ మాజీ సర్పంచ్ మిట్ట గడుపుల అనుఖ్, మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్, నాయకులు దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, కొండ రాజు,మాచర్ల అనిల్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, పోలేపాక అంజయ్య, వంగాల దాసు, మిర్యాల జనార్ధన్, మిరియాల శ్రీను, చింతకుంట్ల హరీష్, మడిపెద్ది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓజేటి సెంటర్లను సందర్శించిన ప్రిన్సిపాల్ రామిరెడ్డి

**కల్వకుర్తి ప్రజా దర్బార్ నవంబర్ 20 :**
కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామిరెడ్డి శనివారం ఓజెటి సెంటర్లను సందర్శించారు. సెంటర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నేర్చుకుంటున్న వృత్తి నైపుణ్యాన్ని గురించి ఆరా తీశారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన వొకేషనల్ విద్యార్థులు ఆన్ జాబు ట్రైనింగ్‌లో భాగంగా వివిధ ఓజేటి సెంటర్లలో ట్రైనింగ్ పొందుతున్నారు. సీనియర్ లెక్చరర్స్ రమాకాంత్ ,శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో విద్యార్థుల యొక్క పనితనాన్ని ప్రిన్సిపాల్ రామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల వొకేషనల్ విద్యార్థులు చదువుతో పాటుగా చక్కటి క్రమశిక్షణతో ఆన్ జాబ్ ట్రైనింగ్ లో మంచి ప్రతిభను కనబరుస్తు వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఓజేటి సెంటర్లను సందర్శించిన వారిలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణయ్య, లైబ్రేరియన్ లక్ష్మీ కాంత్ సాగర్, లెక్చరర్లు ఆయిల్ సదానందం గౌడ్, విద్యార్థులు, ప్రభు కుమార్, ఉమా మహేశ్వర్, హేమంత్ రెడ్డి, ముజాఫర్, జానీ బాబా మొదలైన వారు పాల్గొన్నారు.



# మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ నుండి లగచర్లకు బయలుదేరిన గిరిజన నాయకులు







**కడ్తాల్ ప్రజాదర్బర్ ప్రతినిధి నవంబర్20 :**
లగచర్లలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లగచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని, అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు, గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనులపై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లగచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్ అంజి నాయక్ మోతిలాల్ నాయక్ శ్రీను నాయక్ జగన్ సక్రు నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన రైతన్నలు..!!

- పత్తి కొనుగోలు నిలిపివేసిన మార్కెట్ వ్యాపారులు..
- పత్తిని కొనుగోలు చేయాలంటూ రోడ్డుపై రైతులు ధర్నా..
- రైతుల ధర్నాకు సిపిఐ, సిపిఎం నాయకుల మద్దతు..







**జూలూరుపాడు నవంబర్ 20 (ప్రజాదర్బార్) :**
జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డు నందు పత్తి కొనుగోలు విషయమై. రైతులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా వ్యాపారులు బుధవారం పత్తి కొనుగోలు నిలిపివేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారుల తీరును నిరసిస్తూ తక్షణమే పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఉప మార్కెట్ యార్డ్ సమీప ప్రధాన రహదారిపై సిపిఐ, సిపిఎం పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మంగళవారం 19-11-2024న మార్కెట్ అధికారులు, వ్యాపారుల మధ్య జరిగిన చర్చలలో తారం, కటింగ్ చేయకుండా పాత పద్ధతిలో కొనుగోలు చేయాలని వ్యాపారులకు అధికారులు ఆదేశించారు. అధికారుల నిబంధనలు తమకు శాపంగా మారాయని, తాము పాత పద్దతిలో పత్తి కొనుగోలు చేయలేమని, మూడు శాతం కటింగ్ అయితేనే తమకు గిట్టుబాటు అవుతుందని డిమాండ్ చేస్తూ వ్యాపారులు పత్తి కొనుగోలు నిలిపివేశారు. వ్యాపారులతో ఏన్కూర్ మార్కెట్ సూపర్వైజర్ రామారావు, సిపిఎం, సిపిఐ మండల కార్యదర్శులు, రైతులతో చర్చలు జరిపారు. వివిధ ప్రాంతాల నుంచి రైతులు పత్తిని విక్రయించేందుకు ఉప మార్కెట్ యార్డ్‌కు వచ్చారని, కొనుగోలు చేయకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని, పత్తిని కొనుగోలు చేయాలని వ్యాపారులను కోరారు. అయినప్పటికీ వ్యాపారులు పత్తిని కొనుగోలు చేయడానికి ముందుకు రాలేదు. దీంతో రైతులు రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. సుమారు రెండు గంటలు ధర్నా చేయడంతో భారీగా వాహనాలు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు, విషయం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు ధర్నా వద్దకు చేరుకుని సమస్యలు ఉంటే చర్చించుకొని పరిష్కరించుకోవాలని, పార్టీల నాయకులకు. రైతులకు ఆందోళన విరమించాలని సూచించారు. ట్రేడర్స్ వచ్చి పత్తిని కొనుగోలు చేస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని రైతులు పోలీసులకు తెలిపారు. మార్కెట్ సిబ్బంది ఖమ్మం జిల్లా మార్కెట్ శాఖ కార్యదర్శి ఎండి అలీ దృష్టికి రైతుల సమస్యను తీసుకువెళ్లారు. దీంతో ఆయన వ్యాపారులతో మాట్లాడి పాత పద్ధతిలోనే పత్తిని కొనుగోలు చేయాలని వ్యాపారులకు సూచించారు. మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి ఆలీ సూచన తో పత్తిని కొనుగోలు చేస్తామని వ్యాపారులు హామీ ఇవ్వటంతో రైతులు ఆందోళన విరమించారు.

# యువతకు భవిష్యత్తు తీర్చిదిద్దేదిన గ్రంథాలయాలు

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు**

**కామారెడ్డి జిల్లా ప్రజా దర్బార్ ప్రతినిధి నవంబర్ 20 :**
కామారెడ్డి 57వ జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాల సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు భవిష్యత్తు కల్పించేది గ్రంథాలయాలు అని, గ్రంథాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే తోడ్పాటుతో పాటు దాతల సహకారంతో గ్రంథాలయాల్లో యువతకు, విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పోటీ పరీక్షల మెటీరియల్ సమకూర్తున్నమని తెలిపారు. యువత ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఉద్యోగ అవకాశాలను సంపాదించాలని తెలిపారు. అదనంగా అవసరమైన భవన నిర్మాణానికి, ఇతర నిధుల కోసం ముఖ్యమంత్రి తో మాట్లాడి జిల్లాలోని గ్రంథాలయాలకు స్వంత భవనాలు, వైఫై, పుస్తకాలు, సౌకర్యాలకు చర్యలు తీసుకొంటామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం పలు పోటీ పరీక్షలు నిర్వహించి 51,000 ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ, పోలీసు, మెడికల్ తదితర శాఖల్లో నియామకాలు చేపట్టామని తెలిపారు. 120 కోట్లతో సమీకృత రెసిడెన్షియల్ స్కూల్‌లో భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు సాధించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, గత వారం రోజుల నుండి గ్రంథాలయ వారోత్సవాల నిర్వహించుకోవడం జరుగుతున్నదని, రంగోలి, వ్యాస రచన, మెహందీ, చిత్ర లేఖనం వంటి పోటీలు విద్యార్థులకు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరారు. గ్రంథాలయాల్లో రానున్న కాలంలో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం. చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల నుండి జరుగుతున్న వారోత్సవాలలో 25 స్కూల్ పిల్లలు పాల్గొన్నారని తెలిపారు. వారికి వివిధ పోటీలను నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పలు ఉద్యోగ నియామకాల్లో 200 మందికి ఉద్యోగాలు రావడం జరిగిందని, వారందరూ ఈ గ్రంథాలయాల్లో చదువుకున్నవారు అని తెలిపారు. దాతల సహకారంతో పుస్తకాలు కొనుగోలు చేశామని, వై ఫై సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. దోమకొండ, బీబీ పేట్, మాచారెడ్డి వంటి గ్రంథాలయాలు అద్దె భవనాల్లో నడిపిస్తున్నామని వాటికి స్వంత భవనాలను ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. తొలుత పాఠశాల విద్యార్థులచే నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అనంతరం



200 మంది ఉద్యోగాలు పొందిన వారిని శాలువా, మెమెంటో లతో సత్కరించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, డి ఎస్పీ నాగేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్, వైస్ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయాల రీడర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి ఒక మోసాల పుట్ట



**తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చాతిరి స్వామి**

**సిద్దిపేట నవంబర్ 20 (ప్రజాదర్బార్) :**
ధరణి ఒక మోసాల పుట్టగా తయారై రైతులను నరకయాతనకు గురి చేస్తుందని తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఉమ్మడి జిల్లా కన్వీనర్ చాతిరి స్వామి ఆరోపించారు. రెవెన్యూ చట్ట సవరణలు, భూసంస్కరణల కేంద్రంగా జరపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 9న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్రికను సిద్దిపేట ప్రెస్ క్లబ్లో తెలంగాణ రైతు కూలీ పోరాట సమితి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలుపరిచిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో ఉసిరి పారేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు భూమాత పేరుతో అదే ధోరణి అవలంబించడం సరికాదన్నారు. రెవెన్యూ సంస్కరణను భూసంస్కరణలతో జోడించి రూపొందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించి తలపెట్టిన రాష్ట్ర సదస్సులో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టియూఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మేకల రాములు, రైతు కూలీ సంఘం నాయకులు కిసరి ఎల్లం, మల్లేశం, గొర్ల ప్రభాకర్, మల్లుపల్లి ఎల్లం పాల్గొన్నారు.

## లాయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్ అందజేత..!



**తల్లాడ నవంబర్ 20(ప్రజాదర్బార్) :**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నారుగూడెం జడ్పీహెచ్ఎస్ నందు పీఎంజేఎఫ్ లయన్ మదన్ మోహన్ రేపాల సారధ్యంలో. స్పోర్ట్స్ కిట్ వితరణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది ముఖ్యఅతిథిగా విచ్చేసిన లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పిడిజి మాట్లాడుతూ ఆటల వల్ల ప్రతి ఒక్క విద్యార్థి కూడా శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని ఆటలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా రాబోయే రోజులలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి డిస్ట్రిక్ట్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు డి సి లు దార శ్రీనివాస్ రావు. కర్నాటి లక్ష్మారెడ్డి జోన్ చైర్మన్. పెనుగొండ ఉపేందర్ రావ్ నల్గొండ క్లబ్ సభ్యులు కోటేశ్వరరావు. పిచ్చయ్య తదితర క్లబ్ సభ్యులు. పాల్గొనడం జరిగింది.

# ప్రజాదర్బార్ కథనానికి స్పందించిన అధికారులు
# మురికి నీరు సాఫీగా వెళ్లేందుకు జెసిబితో పనులు



**హర్షం వ్యక్తం చేసిన ఆ కాలనీవాసులు**

**ప్రజాదర్బార్, యాచారం, నవంబర్ 20:** మురుగునీరు రోడ్డుపై ఏరులై పారుతోందని గత కొంతకాలంగా యాచారం పట్టణంలోని నంది వనపర్తి రోడ్డుకు ఉన్న కాలనీవాసులు పాదచరులు గత కొంతకా లంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మనందరికీ తెలిసిందే. ఎట్టకేలకు ప్రజాదర్బార్లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి మురుగునీరు రోడ్డుపై పారకుండా సాఫీగా వెళ్లేలా జెసిబితో పనులు చేయించారు. మురుగునీరు రోడ్డుపై ఏరులై పారుతుంది మా కష్టాలను పట్టించుకోని మహాప్రభువు అని ప్రజా దర్బార్ దినపత్రి కలో బుధవారం రోజు వచ్చిన కథనానికి అధికారులు స్పందించి మురుగునీరు సాఫీగా వెళ్లేలా పనులు చేయించారు దీనితో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నంది వనపర్తి రోడ్డు నుండి వాహనదారులు, పాదచరులు ప్రయాణించాలంటేనే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేది. ప్రజాదర్బార్ ప్రజల పక్షాన నిలబడి వారికి న్యాయం చేసేందుకు బుధవారం రోజు దినపత్రికలో శీర్షికను ప్రచురించడంతో అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొని ఆ ప్రాంత ప్రజల కష్టాలను తీర్చడంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.



## వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలి

• ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**నాచారం, 20 నవంబర్, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
వినియోగదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డా. ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని చిన్న బజార్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కజ్బా రెస్టారెంట్ ను బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపార రంగంలో రాణించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి గారు, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ అభివృద్ధికై ఆశీర్వదించండి



**జైపూర్, నవంబర్ 20 (ప్రజాదర్బార్) :**
నూతన రైస్ మిల్ అభివృద్ధికై ఆశీర్వదించాలని ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులను తాజా మాజీ ఎంపీటీసీ రాచర్ల సతీష్ కోరారు. మండల పరిధిలోని కుందారంలో స్థానికంగా రాచర్ల సతీష్ తో కలిసి రాచర్ల శ్రీనివాస్ నిర్మించిన నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరై మిల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అత్యాధునిక పరికరాలతో మిల్లు నిర్మాణం చేపట్టామన్నారు. మిల్లు ప్రారంభోత్సవాన్ని ఘనంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమన్వయంతో వరి ధాన్యం సేకరణ చేపట్టాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్.**

**మంథని, నవంబర్ 20, (ప్రజాదర్బార్ :**
వరి ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున సమన్వయంతో ధాన్యం సేకరణ చేపట్టాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంథని మండలం ఆరెందలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, మల్లారం కేంద్రాన్ని డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, నాగెపల్లి, అడవిసోమన్ పల్లి, చిన్నఓదాల కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు, సెంటర్ ఇన్చార్జీలు, రైతులు, హమాలీలు, లారీ యజమానులు



సమయ్వంతో వ్యవహరించి కొనుగోళ్లు సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ కు రూ.2320, సాధారణ రకానికి రూ.2300, సన్న రకానికి అదనంగా రూ.500బోనస్ పొందాలని కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించి వెనువెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని సెంటర్ ఇన్ చార్జీలు, ట్యాబ్ ఆపరేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు సిరిమూర్తి ఓదెలు, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, నాయకులు కుడుదుల వెంకన్న, పేరవేన లింగయ్య, ఊట్ల అనిల్, గూడ శ్రీనివాస్, మహేందర్, తోటపల్లి గట్టయ్య, రవి, గడ్డం మల్లయ్య, కొటారి బాపు, జనగామ సడువలి, మండపు మధు, కుంభం సమ్మిరెడ్డి, గట్టు సంజీవ్, నాగుల రాజయ్య, మోత్కు బాపు, సంతోష్, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# లగచర్ల దాడి వెనక కేటీఆర్ కుట్ర

**నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్20(ప్రజాదర్బార్) :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్పై కాంగ్రెస్ నేత, నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి సీరియస్ కామెంట్స్ చేశారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గట్లపై బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ ను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భేటీ అయ్యారు.వీరితో పాటు ఎస్టి కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లా నాయక్, రైతు సంఘం కార్పొరేషన్ చైర్మన్ కోదండరాం పాల్గొన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా లగచర్లలో కేటీఆర్ కుట్రలు చేసి,ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు పదేళ్లు అధికారం ఇస్తే గిరిజనుల కోసం ఏం చేశారని ప్రశ్నించారు. లగచర్లలో ప్రజలు, రైతులను రెచ్చగొట్టి అధికారుల మీదకు ఉసిగొల్పింది మీరు కాదా? అని మండిపడ్డారు. గొడవలకు కారణం కేటీఆర్ అని తేలడంతో కొత్త డ్రామాలకు తెరలేపారని సీరియస్ అయ్యారు. రైతుల ముసుగులో బీఆర్ఎస్ నేతలు కలెక్టర్పై దాడి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేందుకు పథకం ప్రకారం ఆ పార్టీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇది సీఎం రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి కాదని, ప్రజాస్వామ్య పాలనపై జరిగిన దాడి అన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత




రాకపోవడంతో ప్రజలను బీఆర్ఎస్ రెచ్చగొడుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందని అన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టి సారించాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు
- నాగసమందర్ గ్రామంలో పర్యటించిన
- జిల్లా పంచాయతీ అధికారినీ డాక్టర్ జయసుధ



**ధారూర్, నవంబర్ 20 ప్రజాదర్బార్ :**
గ్రామాలలో పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టి సారించాలని, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారినీ డాక్టర్ జయసుధ అన్నారు. బుధవారం మండలం పరిధిలోని



నాగసముందర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆమె అకస్మాత్తుగా తనిఖీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, కంపోస్ట్ షెడ్, నర్సరీ, వైకుంఠధామం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆమె రికార్డులను పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శి అనంతరాజ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మండల పంచాయతీ అధికారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్ల ఖాన్, పంచాయతీ కరోబర్ నర్సింలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

**తాండూర్ నవంబరు 20 ప్రజా దర్బార్ :** ఆపదలో ఉన్న కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. తాండూర్ మున్సిపాలిటీతో పాటు యాలాల్ మండలం అగ్గనూరు గ్రామంలో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యాన్ని ఇచ్చారు. యాలాల్ మండలం అగ్గనూర్ గ్రామంలో మాజీ ప్రజా ప్రతినిధి శేరి చెన్నా రెడ్డి గారు స్వర్గస్తులైన విషయం తెలుసుకొని అగ్గనూర్లోని వారి నివాసానికి వెళ్లి చెన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



చెన్నారెడ్డి తో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేస్తూ ఆయన కుమారులు మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, భార్య బుచ్చమ్మ లకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తాండూర్ పట్టణంలోని మార్వాడి బజార్కు చెందిన పురుషోత్తం బూబ్ గారు స్వర్గస్తులైన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.తాండూర్ పట్టణం బృందావనం కాలనీ కీ చెందిన లతీఫ్ (సైకిల్ టాక్సీ) మాతృమూర్తి ఈరోజు ఉదయం స్వర్గతులైన విషయం తెలవగానే వారి నివాసానికి వెళ్లి పార్థివా దేహానికి నివాళులు అర్పించారు. మైమునా బేగం కుమారులు లతీఫ్, ఆఫీస్, నజీర్, ఖదీర్, వహీద్ లకుతన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి నాయకులు.. కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి విరాళం




**పరిగి,నవంబర్ 20(ప్రజాదర్బార్) :**
వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధికి ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన వడ్డే ఆంజనేయులు రూ.51వేల నగదును అయ్యప్ప స్వామి దేవస్థానం, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు,గురు స్వాములు పట్లోల్ల వెంకట్రామిరెడ్డి,అంగడి ఈశ్వరయ్య,సుంకరి.సతీష్ కుమార్,కలకొండ చంద్రశేఖర్,టి.శివకుమార్ గౌడ్ లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి స్వాములు పి.వెంకటయ్య,ఎం.నందు, స్థానికులు గొల్ల ఆంజనేయులు,ఐలగారి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శివసాయి దేవాలయంలో అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ



**అల్వాల్, నవంబర్ 20 (ప్రజాదర్బార్) :**
అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిధి, సూర్య నగర్ లోని శ్రీ శివ సాయి దేవాలయంలో మండలం (41) రోజులు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు, అయ్యప్ప భక్తులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని ధన్యులు కావాలని వారు కోరారు. డిసెంబర్ 15వ తేదీ వరకు అన్న ప్రసాద కార్యక్రమము ఉంటుందని, అన్న ప్రసాదమునకు ధన మరియు వస్తు రూపేణ సహాయ సహకారాలు ఇవ్వదలచిన వారు ఆలయంలో సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్, రాజు స్వామి, మల్లేష్ స్వామి, వెంకటేష్, రమేష్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## గణేషుల సుసీలకి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..!



**తల్లాడ, నవంబర్ 20 (ప్రజాదర్బార్) :** మండలం నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేషుల రవి మాతృమూర్తి ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా మృతి చెందిన విషయం విధితమే. వారి దశదిన కార్యక్రమం ఈరోజు బుధవారం నూతనకల్ గ్రామంలో వారి స్వగృహంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## తాహసిల్దారికి వినతి..



**తల్లాడ, నవంబర్ 20 (ప్రజాదర్బార్) :**
మండలం ఎంపీడీవోకి మండలం పంచాయతీ వివోకి వినతి పత్రాలు ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోదుగు ఆశీర్వాదం ఉద్యమకారుల ఫోరం. మండల అధ్యక్షులు తేళ్ళపుట వెంకటనారాయణ. మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల పుట్ట లాలయ్య తల్లాడ మండల కార్యదర్శి తేళ్ల పుట్ట వెంకటేశ్వర్లు. మండల సహాయ కార్యదర్శి ఎక్కిరాల బాబు సహాయ కార్యదర్శి తేలపుట ప్రసన్న కుమార్. తల్లాడ మండల సహాయ కార్యదర్శి తేలపుట వెంకటేశ్వర్లు. జర్నలిస్టులు టి జె ఎం యుఖమ్మం జిల్లా సెక్రెటరీ నారపోగు ప్రసాదు. గొడ్ల శ్రీను. మేడి బసవయ్య. పాల్గొన్నారు.

# దోమ ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ







**దోమ, ప్రజా దర్బార్, (నవంబర్ 20) :**
దోమ మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను దోమ మండల పరిషత్ అభివృద్ధి అధికారి హెచ్.మహేష్ బాబు పరిశీలించారు. ఊటుపల్లి తండాలో అధికారులు సేకరిస్తున్న సమగ్ర కుటుంబ వివ రాలను పరిశీలించారు. ఊటుపల్లి గ్రామ పంచాయతీలోని పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలలో పలురికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వచ్చే 2024-25 సంవత్సరమునకు గాను దోమ మండల పరిధిలోని 36 గ్రామపంచాయతీ ఉండగా ప్రతి గ్రామ పంచాయతీకి ఒక నర్సరీ ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం మండల పరిధిలో మూడు లక్షల తొంబై వేల మొక్కలు పెంచుటకు టార్గెట్ ఇవ్వడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో ఊటుపల్లి గ్రామ కార్యదర్శి, అంగన్ వాడి టీచర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి






- కలెక్టర్ జితేష్ వి.పాటిల్..
- సీఎస్ఆర్ నిధులపై ఎమ్మెల్యేలతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 ప్రజాదర్బార్ :**
కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశ్ర మల ప్రతినిధులను కోరారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యేలు కూ నంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్యలతో పాటు వివిధ పరిశ్ర మల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, విద్య, వై ద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటా యిస్తామన్నారు.
ఇక్కడ ఉన్న సంస్థలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్‌ను తమ వంతు బాధ్యతగా రెండు శాతం నిధులను అందజే యాలని ఆయన కోరారు.
గతంలో సిఎస్ఆర్ నిధుల కింద జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ఉన్నటువంటి ప్రభావిత ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులను విజయవంతంగా చేపట్టడం జరిగిం దన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.సీఎస్ఆర్ నిధులను స్థానిక ప్రజాప్ర తినిధుల సూచనల మేరకు అవసరమైన పను లకు ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొంది స్తామని కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగో పాల్, సింగరేణి, కేటీ పీఎస్, ఐటిసి, నవభారత్, బీటీపీఎస్ యాజ మాన్యాలకు చెందిన ఉన్నతాధికారులు, జీఎం ఇండస్ట్రీస్ తిరుపతయ్య, సీపీఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా పేరుతో కొడంగల్‌లో దౌర్జన్యకాండ కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




- అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు - లగచర్ల రైతులకు న్యాయం చేయాలి
- గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

**పరిగి,నవంబర్ 20(ప్రజాదర్బార్) :**
ఫార్మా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొడంగల్‌లో దౌర్జ న్యకాండ నిర్వహిస్తుందని అమాయక గిరిజన ప్రజలపై అక్రమ కేసులు పెట్టారని వికారాబాద్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల ఘటనపై గిరిజనులతో మాట్లాడటానికి వెళుతున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు మధ్యలో అడ్డుకొని అరెస్టు చేసి బొంరాస పేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు గిరిజనుల భూములు లాక్కోవడానికి కూడా వెనుకాడటం లేదని కొడంగల్ నియోజకవర్గంలో ఎవరైతే ప్రజా సమస్య మీద పోరాటం చేస్తారో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషనులకు తరలిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నుండి గిరిజన విద్యార్థి సంఘం జాతీయ రాష్ట్ర నాయకులు ఇందల్ రాథోడ్ వెంకట్ బంజారా లోకేష్ నాయక్ బాలాజీ నాయక్ శ్రీనివాస్ నాయక్ మాట్లా డుతూ గిరిజనులపై కొడంగల్‌లో జరుగుతున్నటువంటి విషాద ఘటనపై మాట్లాడటానికి వెల్లిన నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సమంజసం కాదని రేవంత్ రెడ్డి పతనం మొదలైందని గిరిజన విద్యార్థి సంఘం నాయకులను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారని కానీ రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని అణచివేసేందుకు సిద్ధంగా ఉన్నారని, గిరిజనులకు న్యాయం చేయవలసిన ప్రజా ప్రతినిధులు మద్దతు ఇవ్వకపోవడం బాధాకరమని, నిజమైన రైతులను జైలులో నిర్బంధించడం బాధాకరమని సంఘం నాయకులు ఆరోపించారు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట బంజారా అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు నిందలు రాథోడ్ జాతీయ ప్రధాన కార్యదర్శి బాలాజీ నాయక్ కార్యనిర్వాహక అధ్యక్షులు వెం కట బంజారా లోకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత
- వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్



**పరిగి,నవంబర్ 20(ప్రజాదర్బార్) :**
నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన కర్రె నర్సింలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టి.వెంకటేశం, ఎల్లయ్య, నర్సిములు, రామయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, కొమ్ము శ్రీనివాస్, సురేష్, శ్రీను, రమేష్, భాను, మురళి తదితరులు ఉన్నారు.

## శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి దేవస్థాన రాజగోపురం ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, నవంబర్ 20:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి లో శ్రీ సీతారామ చంద్ర స్వామి శ్రీ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన రాజగోపురం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవారాధనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఆ సీతారామచంద్ర స్వామి యొక్క ఆశీస్సులు చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బూర్గుబావి హనుమంతరావు, బూర్గుబావి సత్యనారాయణ, బి శివకుమార్, డప్పు నరేందర్ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మగ్దుమ్ నగర్ మండల ప్రజా పరిషత్

# ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మించాలి



### కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య ఆర్జి


**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, నవంబర్ 20 :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్గం నగర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏర్పడి దాదాపుగా 20 సంవత్సరాలు పూర్తి అవుతున్న ప్రహరీ గోడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడఐలయ్య గౌడ్ అన్నారు. బుధవారం ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి గత ప్రభుత్వం టిఆర్ఎస్ విద్యా వ్యవస్థను నాశనం చేసిందని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు స్పందించలేదని పాఠశాల ఏర్పాట్లు ప్రధాన పాత్ర పోషించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మిస్తామని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు హామీ ఇచ్చారు పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలిసి అల్పాహార జావాను తాగారు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలల తరబడివేతనాలు బకాయిలు రావటం లేదని మధ్యాహ్న భోజన కార్మికులు వివరించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన జీతభత్యాలు మెస్ చార్జీలను పెంచే విధంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నాయకత్వం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్. ఉపాధ్యా యులు మహిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియాకు ఎంపికైన కళాకారులకు సన్మానం

**మందమర్రి టౌన్, నవంబర్ 20(ప్రజా దర్బార్) :** మందమర్రి ఏరియా వర్క్ షాప్‌లో గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ సి.హెచ్.పి శర్మ అధ్యక్షతన స్పోర్ట్స్ బాడీ బిల్డింగ్ మరియు కల్చరల్ మీట్లో కంపెనీ లెవెల్ లో పాల్గొని ఫస్ట్ ప్రైజ్ సాధించి కోల్ ఇండియాకు ఎంపికైన కళాకారులకు సన్మానం చేశారు. ముఖ్య అతిథులుగా వచ్చిన ఏరియా ఏజీఎం వెంకటరమణ ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు మాట్లాడుతూ,క్రీడలు మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ ఆరోగ్యానికి ఆనందానికి ఎంతో దోహదపడతాయని, మన సింగరేణి కళాకారులకు యాజమాన్యం ఎంతో ప్రోత్సహిస్తూ సహకరిస్తుందని, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఇలాంటి ఆనవాయితీ లేదని చెప్పారు. బాడీ బిల్డింగ్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన బత్తుల వెంకటస్వామి కల్చరల్ వింగ్ లో ఆర్కెస్ట్రాల నైపుణ్యం సాధించిన దేవిడ్సన్ అండ్ బృందము సాధనవేణి ప్రభాకర్, హేమంత్ కుమార్, వెంకట రాజేశ్వరరావు బాల్ బ్యాడ్మింటన్ ఫస్ట్ ప్రైజ్ పొందిన పెద్దపల్లి బానయ్యలను టీ మేనేజర్ భీమనాదుని సుదర్శన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ యాక్టింగ్ కృష్ణారెడ్డి ఇంజనీర్లు శంకర్ మూర్తి,సత్య గౌడ్,నాగుల శ్రీనివాస్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ములకలపల్లి వెంకటేశ్వర్లు, తోట వెంకటస్వామి తదితర వర్క్ షాప్ అన్ని సెక్షన్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




## ఆగి ఉన్న కారు అద్దాలు పగలగొట్టి 1,80,000 చోరీ



**ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20(ప్రజా దర్బార్):**
నిర్మల్ జిల్లా బైంసా డివిజన్ కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం సమీపాన గల భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో ఆగి ఉన్న కారు అద్దాలు పగలగొట్టి దాదాపు 1,80,000 చోరీ ఘటన బైంసా కేంద్రంలో బుధవారం జరిగింది బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని గతేంద్ర గ్రామానికి చెందిన బీడీ కంపెనీ నిర్వహిస్తున్న అల్లం భోజన్న బీడీ వర్కర్లకు ప్రతినెల చెల్లించే వేతనాలను బ్యాంకుకు డబ్బులు డ్రా చేయడానికి వచ్చాడు అతను బ్యాంకులో 90 వేల రూపాయలు డ్రా చేసి మిగతా 90000 అతను కారులోని బ్యాగులో ఉంచాడు ఇది గమనించిన దుండగులు కారు వద్దలు పగలగొట్టి బ్యాగులో ఉన్న డబ్బులు ఇతర వస్తువులు దొంగిలించారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితున్ని గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నారు కాగా బస్టాండ్ పక్కన గల బ్యాంకులో పెద్ద నోట్లను చిన్న నోట్లుగా మార్చుకోవడానికి బాధితుడు వచ్చినట్లు తెలిపాడు.

## 22వ ఉర్సు మహోత్సవం



**ఇల్లందు, నవంబర్20( ప్రజా దర్బార్) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల పరిధిలోని సత్యనారాయణపురం లవ్ వెలిసిన హజరత్ నాగుల్ మీరాఉర్సు మహోత్సవం ఈనెల 30న 1వ తేదీల్లో నిర్వహించనున్నట్లు ఉర్సు నిర్వాహక కమిటీ తెలిపింది. బుధవారం దర్గాలో ఉర్సు మహోత్సవ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ సభ్యులు మాట్లాడుతూ దర్గా నిర్వాహకులు (మాలిక్ ) లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 30వ తేది సాయంత్రం ఐదు గంటలకు నెంబర్ 2 బస్తీ లోని హజరత్ ఖాసిం దూల దర్గా షరీఫ్ నుండి చాదర్ గంధం బయల్దేరి ఆరు గంటలకు నాగోల్ మీద జరగకు చేరుకుంటుందన్నారు. నవంబర్ 1న హజరత్ ఖాసిం దుల దర్గా నుండి నిమిషాని లు మేళ తాళాల తో డప్పు వాయిద్యాలతో, కోలాటాలు, వివిధ రకాల విన్యాసాల నడుమ అధిక సంఖ్య భక్తులతో ఊరేగింపుగా నాగుల్ మీరా దర్గాకు చేరనుందన్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం నిర్వహించనున్నాడని, సాయంత్రం 6 గంటలకు సలామి, 7 గంటలకు ఖవాలీ కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానిక ప్రజలతో పాటు పరిసర ప్రాంతాలు, జిల్లాలు, రాష్ట్రం నుండి భక్తులు వేలాదిగా పాల్గొంటారని, వారి సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారని, భక్తులు భారీ ఎత్తున పాల్గొని నాగుల్ మీరా మౌల చాన్ దర్గా షరీఫ్ తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కమిటీ కోరింది.

## మాలల సింహాగర్జనను విజయవంతం చేయండి

### - ఐ.ఎమ్.ఎల్.ఏ



**మధిర నవంబర్ 20 ప్రజా దర్బ న్యూస్ :** మధిర మండలం మడుపల్లిలో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మరి ప్రకాష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో మాలల సింహగర్జన పోస్టర్ రిలీజ్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎమ్ ఎల్ ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటవ తేదీన సికింద్రాబాద్ జింకానా (పరేడ్) గ్రౌండ్‌లో జరిగే మాలల సింహాగర్జన బహిరంగ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాలలపై కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని మాలల ఆస్థిత్వాన్ని కాపాడుకోవాలి అని ఐక్య పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామీ నెరవేర్చాలి

### వికలాంగులకు ఆరు వేయిల పెన్షన్ ఇవ్వాలి

### ఎన్పి ఆర్డి జిల్లా అధ్యక్షులు జే.దశరథ్



**దోమ, ప్రజా దర్బార్, (నవంబర్ 20) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగులకు ఇస్తామన్న ఆరు వేయిల పెన్షన్ హామీని నెరవేర్చాలని ఎన్పి ఆర్డి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో దోమ మండల పరిధిలోని బాసుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి జిల్లా అధ్యక్షులు జె.దశరథ్‌తో కలిసి మెమోరరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ 6000 లకు పెంచి వెంటనే అమలు చేయాలని ఎన్పి ఆర్డి ఆధ్వర్యంలో నవంబర్ 20 నుంచి డిసెంబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా దశల వారిగా ఆందోళన నిర్వహిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం 2024 జనవరి నుండి పెంచిన పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి పన్నెండు నెలలు గడుస్తుందన్నారు. పింఛన్ కోసం 44,49,767 మంది లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. కొత్త దరఖాస్తులు చేసిన 24.84 లక్షల మందికి ఇప్పటివరకు పెన్షన్ మంజూరు కాలేదని,2014 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరుకు ఆదాయ పరిమితి విధిస్తూ జీవో 17 ను విడుదల చేసిందని,వెంటనే ఆ జీవోను రద్దు చేయాలన్నారు.2015 సంవత్సరం కంటే ముందు సదరం సర్టిఫికెట్ పొందిన వారు ఆన్లైన్ ప్రింట్ తీసుకునే అవకాశం లేనందున సదరం సర్టిఫికెట్లు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు.అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు ఉచిత బస్పాస్ సౌకర్యం కల్పించాలని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టుల గుర్తింపు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రతి నెల 5వ తారీఖు లోపు పెన్షన్ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు 5 శాతం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ కోసం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలన్నారు.వికలాంగుల అంశాలను తక్షణమే పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జి.రాజు, కార్యదర్శి ఎం వెంకటయ్య,గోపాల్, సభ్యులు టి.వెంకటయ్య టీ.పెద్ద వెంకటయ్య,టీ. మొగులయ్య,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన ప్రదాయిని దర్శించుకున్న నిర్మల్ నూతన విద్యాశాఖ అధికారి



**ముధోల్ నియోజకవర్గం, ప్రతినిధి నవంబర్ 20(ప్రజా దర్బార్):**
నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లో వెలసినబాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నూతన జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ అర్చకులు వేద పండితులు, అనంతరం బాసరలోని వివిధ పాఠశాలలను సందర్శించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలల విద్యార్థులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న వెంకటరమణ, భోజన్న, బాసర మండల విద్యాధికారి మైసజీ, పి ఆర్టియ అసోసియేట్ అధ్యక్షులు కొక్కుల గంగాధర్, బాసర మండల కాంప్లెప్రధానోపాధ్యాయులు నరసయ్య, బాబురావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, నవంబర్ 20(ప్రజాదర్బార్ :**
బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కర్రె నర్సింలు అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తను అందుబాటులో లేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్ ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కటికే నర్సింలు, గ్రామ ప్రధాన కార్యదర్శి జెట్టిగళ్ల వెంకటయ్య, మాజీ వార్డ్ సభ్యులు లక్ష్మీ వెంకట్రాములు, కర్రె రాములు, స్థానిక నాయకులు రాంచందర్, శివని చుక్కయ్య, కర్రె నర్సింలు, సత్తయ్య పెద్ద గోపాల్, శివని ఎల్లయ్య, రవికుమార్, వెంకటయ్య, కొమ్ము అంజి, బాలకృష్ణ, శివని బిమయ్య, శివని నర్సింలు, సురేష్, నాగని బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో నిమిరేటర్ల విధులు కీలకం

### దోమ మాజీ వైస్ ఎంపిపి బంగ్లా యాదయ్య గౌడ్



**దోమ, ప్రజా దర్బార్, (నవంబర్ 20) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎనిమిరేటర్ల విధులు చాలా కీలక మని దోమ మండల మాజీ వైస్ ఎంపిపి బంగ్లా యాదయ్య గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు.ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఇంటింటి కులగణన సర్వే లో ఎనిమిరేటర్లు నమోదు చేస్తున్న దరఖాస్తు ఫారంలో కుటుంబ వివరాలు నమోదు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని, లేనియెడల ప్రభుత్వానికి తప్పు నివేదికలు వెళతాయని అన్నారు. దరఖాస్తులో కుటుంబానికి సంబందించిన అన్ని వివరాలను నమోదు చేసుకొనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పొందు పరచిందని,ప్రజలు సర్వేలో ఎనిమిరేటర్లకు సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం తమ కుంటుంబ వివరాలను ఎనిమిరేటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బంగ్లా అనితా గౌడ్, కుటంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ కుటుంబ సర్వేకు సహకరించాలి

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూర్ నవంబరు 20 ప్రజా దర్బార్ :** ప్రజలందరూ సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు.సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, ఉపాధి, మరియు, కుల సర్వే-2024 లో భాగంగా బుధవారం తాండూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న ఇంటిలో శాసనసభ్యులు మనోహర్ రెడ్డి వివరాలను నమోదు చేయించుకున్నారు. స్థానిక ఎనమో రైటర్ కు ఫార్మేట్ యందు ఉన్న వివరాలన్నింటిని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రభుత్వం తీసుకున్న సర్వే కార్యక్రమానికి సహకరించాలని, మీ ఇంటికి వచ్చే అధికారులకు వివరాలు అందజేసి సర్వేక సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ జి. విక్రమ సింహారెడ్డి, స్థానిక ఏరియా సూపర్వైజర్ శారద, ఎనీ మోటర్లు ఆంజనేయులు, సంతోష్ కుమార్, లు పాల్గొన్నారు. పూర్తిగా నింపిన తర్వాత గౌర ఎమ్మెల్యే ఫార్మాట్ పై సంతకం చేసి కమిషనర్ కు పారమును అందజేశారు.

# లక్నవరంలో మూడవ దీవిని ప్రారంభించిన మంత్రి జూపల్లి

## పర్యాటక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## పర్యాటక ప్రాంతాలతో మానసిక ఉల్లాసం

## మంత్రులు జూపల్లి, సీతక్క






**గోవిందరావు పేట/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్,నవంబర్ 20(ప్రజాదర్బార్):**
లక్నవరం సరస్సులో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో 7 కోట్ల రూపాయలతో నిర్మించిన మూడవ ఐల్యాండ్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి అండ్ పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్కల ప్రారంభించారు. రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని,రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ములుగు జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి అండ్ పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామం లక్నవరం జలాశయంలో రూ. 7 కోట్ల వ్యయంతో 3 ఎకరాల విస్తీర్ణంలో టీజీటీడీసీ, ఫ్రీకోట్స్ సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన మూడో ద్వీపాన్ని (ఐలాండ్‌ను) ప్రొహిబిషన్ & ఎక్సైజ్, పర్యాటకం, సంస్కృతి అండ్ పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణరావు, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ...సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పర్యాటక శాఖ కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచలనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో రామప్ప, లక్నవరం లాంటి సరస్సులు ఉండటంతో పాటు దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన సమ్మక్క సారలమ్మ జాతర ఇక్కడి జిల్లాకు గుర్తింపు తెచ్చి పెడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక ప్రదేశాలను సుందరంగా తీర్చిదిద్దుతామని, పర్యాటకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులకు పెద్దపేట వేస్తున్నామని పేర్కొన్నారు. ఐలాండ్ అనుభూతి పొందేందుకు అండమాన్, మాల్దీవులు లాంటి సుదూర ప్రదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తెలంగాణలో కూడా ఇలాంటి ఓ అందమైన టూరిజం స్పాట్ ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతాలైన మాల్దీవులు, శిమ్లా, మున్నార్ వంటి ప్రాంతాలను తలపించేలా ఈ ద్వీపాన్ని సుందరీకరించారని చెప్పారు. సుదూరంగా నీరు, చుట్టూ పచ్చని కొండలు మధ్యలో 12 దీవులతో ప్రకృతి అందాలను కలబోసుకున్న లక్నవరానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడి లేని విధంగా మన రాష్ట్రంలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఇక్కడి ఐలాండ్ ప్రాంతాలు చెప్పు దగ్గవిగా ఉన్నాయని అన్నారు. లక్నవరం సరస్సులో 12 ద్వీపాలు ఉండగా ఇప్పటికే రెండు ద్వీపాలలో కాటేజ్ ల నిర్మాణం పూర్తి పూర్తి చేయడం జరిగిందని, మూడవ ద్వీపంలో చూడముచ్చటగా కాటేజ్ ల నిర్మాణం కూడా పూర్తి చేయగా దానిని నేడు అంకురార్పణ చేస్తున్నామని అన్నారు.ఫ్రీకోట్స్ సంస్థ మూడు ఎకరాల స్థలంలో అన్ని వసతులతో నిర్మాణ పనులు పూర్తి చేశారని, ఐదు సంవత్సరాల పాటు సంస్థ వారి ఆధ్వర్యంలో పర్యాటకులకు వసతులు కల్పిస్తారని అన్నారు.వచ్చే ఆదాయంలో సంస్థ వారు పర్యాటక శాఖకు పదిహేను శాతం నిధులు ఇస్తారని, ఐదు కాటేజీల వద్ద కాటేజీల ముందు అనుసంధానం చేస్తూ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలోని పర్యాటకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి డబ్బులను వృధా ఖర్చు చేసుకోకుండా రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి ఉల్లాసాన్ని పొంది తమ ఆయుష్షును పెంచుకోవాలని సూచించారు.రాష్ట్రం లోని పర్యాటక ప్రాంతాలను బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి 250 కోట్ల రూపాయలు కేటాయించాలని విన్నవించడం జరిగిందని, హైదరాబాదులో ముఖ్యమంత్రి మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్న విధంగానే రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను సుందరీకరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితం చిన్నదని సంపాదనే ద్యేయంగా కాకుండా పకృతి అందాలను వీక్షించి మనసుకు ఉల్లాసం కలిగించాలని అన్నారు. లక్నవరం అటవీ ప్రాంతంతో కూడి ఉండటంతో పాటు గుట్టలు, ఎటు చూసినా నీటి ప్రాంతం నీటి ప్రాంతాల్లో ద్వీపాలు ఎ ం ా య ట క ం ల న ం ఆకట్టుకుంటున్నాయనన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... సిఎం రేవంత్ రెడ్డి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయిస్తున్నారని, జిల్లాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చొరవ చూపుతున్నారని, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ 100 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యాటక ప్రాంతాల్లో పర్యటించిన ప్రతి ఒక్కరికి 30 శాతం ఆయుష్ పెరుగుతుందని అన్నారు. పర్యాటక ప్రాంతాలను ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పర్యాటకులు ఎవరు ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. పర్యటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో పర్యాటక ప్రాంతాన్ని ఏమాత్రం పట్టించుకోలేదని, పిపిబి మాడల్ తరహాలో పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో పర్యాటక ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని అన్నారు. ఈ కార్య క్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్, పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరీష్, సంబంధిత అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ,నవంబర్20(ప్రజాదర్బార్)**
ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప మాలధారణ స్వాముల కోసం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మొదటి రోజు ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్.కార్యక్రమ నిర్వాహకులతో కలసి స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ స్వాములు అందరూ కలిసి విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు ,గుడిపాటి నవీన్ బ్రదర్స్ ,బండారి కుశలయ్య కి మరియు కూరగాయల దాతలకు.ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు..

## దివ్యాంగులకు మోడల్స్ అందజేసిన ఎమ్మెల్యే కూనపునేని సాంబశివరావు





**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 ప్రజా దర్బార్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ప్రగతి మైదానంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్త గూ డెం శాసన సభ్యులు కునంనేని సాంబ శివ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లూయిస్ బ్రెయిల్లీ, స్టీఫెన్ హాకిం గ్,పారా ఒలంపిక్స్ లో గెలుపొందిన వారిని స్ఫూ ర్తిగా తీసుకొని అన్ని రంగాలలో జిల్లాను ముందు ఉంచాలని,ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందరికీ అందేలా కృషి చేస్తానని, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి లో జరుగు పోటీలలో కూడా పథ కాలు సాధించాలని ఆకాంక్షించారు. రన్నింగ్,చేస్, షార్ట్ పుట్, కారమ్స్, ట్రై సైకిల్ రెస్ వంటి ఆటల పోటీలలో పాల్గొనీ మొదటి స్థానంలో నిలిచిన వారిలో శారీ రక దివ్యాంగులలో శృతి,నాగేంద్ర బాబు, శైలజ, ఖాసిం, దీపిక,అంధులలో సందీప్, వైశాలి, నరేందర్, రమణయ్య, నంద కిషో ర్,బధిరులలో సాయి కౌశిక్, అనిత,అన్న పూర్ణ, సాగర్, శ్రావణ్ మరియు మానసిక దివ్యాంగులలో రవీందర్,సమతా,ము ష్కాన్,నారాయణ,వైష్ణవి మొదటి స్థానంలో గెలుపొందిన వాళ్ళకి మెడల్స్ ప్రధానం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా,స్వ చ్ఛంద సంస్థ నిర్వాహకులు,ప్రసాద్, క్రిసో లిక్, కృష్ణ వేణి, వికాసం స్కూల్ సిబ్బంది అరుణ, దివ్యాంగుల అసోసియేషన్స్ సభ్యులు జి.సతీష్, రమణయ్య, రామ లింగ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు సుధీర్,లక్ష్మ య్య, మంజిలాల్, కనక దుర్గ,సంతోష్, స్పెషల్ స్కూల్స్ టీచర్లు,విద్యార్థిని విద్యా ర్థులు,హబ్ స్టాఫ్ రూప,సాహితీ,మౌని క,స్వాతి, ఐసీపిఎస్ స్టాఫ్ సందీప్,రంజి త్, నాగరాజు,కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్,నాగేశ్వర రావు,నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడుతూ.

# మీ సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి భరోసా



**మల్కాజిగిరి,నవంబర్ 20, (ప్రజాదర్బార్ ):**
రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడుతూ...మీ సమస్యలను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 40 సంవత్సరాల నుండి తాము ఎదుర్కొంటున్న రైల్వే సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న వారిని రైల్వే అధికారులు ఎవ్వరూ ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకుంటానన్నారు. సాధ్యమైనంత త్వరలో తాను రైల్వే ఉన్నతాధికారులతో సమావేశమై మీ సమస్యలు పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే, సీసీ రోడ్డు, యుజీడీ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఈ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాముయాదవ్, జ్ఞానేశ్వర్, కాలనీ అసోసియే షన్ సభ్యులు ప్రదీప్, యాకూబ్ రెడ్డి, ఇంతి యాజ్, నాని, యాదగిరి, వాసు, నాగేష్, ఈశ్వర్, సులోచన, పద్మ, మల్లిక, ఫయాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎర్ర మట్టి కొండలను మింగుతున్న నల్లా దొంగలు



**ప్రజా దర్బార్ నవాబుపేట (నవంబర్20)న్యూస్:**
సెలవు దినాలే రాత్రి సమయలే అదనుగా మట్టి తరలింపు ప్రభుత్వ గుట్ట లే టార్గెట్. గత కొంత కాలంగా మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో మట్టి మాఫియా ఆగడాలు గ్రామస్తులకు కంటిమీద కురుకు లేకుండా చేస్తున్న సంగతి తెలిసిందే అర్ధరాత్రి మట్టి తరలింపు తెల్లారే వరకు తరలించి ఉదయం ఏమి లే న్నట్టుగా ఎక్కడి వారు అక్కడే ఉండి పోతున్నారు. కానీ గ్రామస్తులకు వాహనాల శబ్దాలతో గత కొంత కాలం నుంచి ఎంతో ఇబ్బంది పడుతూనే ఉన్నారు .అయితే రాత్రి వేళల్లో సెలవు దినాలలో మట్టి తరలిస్తు చకచక్కంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మధ్యకాలంలో లగచర్ల ఘటన మరియు అనంత పద్మనాభ స్వామి బ్రహ్మోత్సవాలు ,ధరూర్ జాతర, గ్రూప్ 3 పరీక్షలు వాటితో పోలీస్ సిబ్బంది బిజీగా ఉండడాన్ని గమనించిన మట్టి మాఫియా విచ్చలవిడిగా మట్టి తరలింపు కొనసాగించారు. మంగళవారం రాత్రి నవాబుపేట ఎస్సై అరుణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి చాకచక్కగా పట్టుకొన్నరు . నాలుగు టిప్పర్లు, ఒక జెసిబి ని పోలీస్ స్టేషన్ కు తరలించి అనంతరం మైనింగ్ అధికారులకు సమాచారాన్ని అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆర్కతల గ్రామస్తులు పోలీసు సిబ్బంది పట్ల ప్రశంసలు కురిపించారు.

# సంతోష్ కుమార్ అను పాఠశాల విద్యార్థి అదృశ్యం



**కోటపల్లి నవంబర్20 ప్రజా దర్బార్ :**
కోటపల్లి మండల కేంద్రానికి చెందిన సంతోష్ కుమార్ అను బాలుడు అదృశ్యమయ్యాడని కుటుంబ సభ్యులుతెలిపారు. వివరాల్లోకి వెళితే దస్తయ్య కుమారుడు సంతోష్ కుమార్ (13) కోటపల్లి గ్రామంలో నివాసం ఉంటూ వికారాబాద్ నెంబర్ 1 హాస్టల్ ప్రభుత్వ బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు.దసరా సెలవుల సందర్భంగా ఇంటికి వచ్చాడని,సెలవుల అనంతరం అక్టోబర్ 16వ తేదీన తిరిగి హాస్టల్లో వాళ్ళ మేనత్త వదిలిపెట్టిందని,మేనత్తను తిరిగి ఊరికి పంపడానికి వికారాబాద్ ఎంఆర్పి పెట్రోల్ బంక్ వద్ద బస్ ఎక్కించాడు. అనంతరం హాస్టల్లోకి వెళ్లాడని కుటుంబ సభ్యులు అనుకున్నారు.చివరకు నవంబర్ 3వ తేదీన హాస్టల్ వార్డెన్ సర్ పేరెంట్స్ మీటింగ్ ఉందని,మీ అబ్బాయిని తీసుకుని రండి అని తెలపగా ఆశ్చర్యానికి గురయ్యారన్నారు.మా పిల్లవాన్ని దసరా సెలవుల అనంతరం హాస్టల్లోకి పంపాము ఇప్పుడు లేడా సర్ అని అడగ్గా లేడని తెలపడంతో వారితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఖంగారు పడ్డారన్నారు.విషయం తెలుసుకుని వెనువెంటనే హాస్టల్ కి వెళ్లి అటెండెన్స్ ను చూస్తే అక్టోబర్ 16వ తేదీ నుండి లేడని తేలింది ధీంతో ఎం చెయ్యాలో తెలియక మా బంధువుల అందరికి సమాచారం ఇచ్చి సమాచారం కనుక్కోగా ఎక్కడ లేడని తేలింది కావున మీకు ఎక్కడైనా కనబడినట్లైతే సమాచారం తెలుపగలరని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. బాలుడు సంతోష్ కుమార్ కి నీలం రంగు అంగీ నలుపు రంగు ప్యాంట్ , ఎత్తు 160 సెంటిమీటర్ లు ఎడమ చేతికి పుట్టు మచ్చ ఉన్నదని తెలుగు ఇంగ్లీష్ భాషలు మాట్లాడగలడని ఆచూకి తెలిసినట్లైతే 7702755326, 7981235426 ఫోన్ నెంబర్ లకు సమాచారం ఇవ్వగలరని కుటుంబ సభ్యులు తెలిపారు

# ప్రభుత్వం భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణం కూల్చివేత



**బెల్లంపల్లి, నవంబర్20(ప్రజాదర్బార్)**
బెల్లంపల్లి పట్టణంలోని 9వ వార్డులో అక్రమంగా నిర్మించిన ఓ అక్రమ కట్టడాన్ని బెల్లంపల్లి రెవెన్యూ మున్సిపల్ అధికారులు బుదవారం కూల్చి వేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకే ఈ అక్రమ కట్టడాన్ని కూల్చివేసినట్లు తాహసిల్దార్ జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లు తెలిపారు. వార్డ్ కౌన్సిలర్ రాము నాయక్ కు డబ్బులు ఇవ్వనందుకే తనపై కక్షతో అధికారులకు తప్పుడు ఫిర్యాదు చేసి తమను నష్టపరిచారని బాధితులు ఆరోపించారు. బాధితులు ఈ విషయమై కోర్టుకు వెళ్లి తమకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని తెలిపారు. అధికారులు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటి నిర్మాణాన్ని కూల్చివేయడం అన్యాయమని ఆవేదన వెలిబుచ్చారు. ఇదే సమయంలో అధికారులు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రభుత్వం ల నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న క్రమంలో ఇంటి యజమాని తాపీ మేస్త్రి లు అధికారులను నానా దుర్భాషలాడడంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# మత్స్యకారుల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య




**టేకులపల్లి, నవంబర్ 20, ప్రజాదర్బార్:**
మత్స్యకారుల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని రోళ్ళపాడు చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలారు. అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీ పై అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. త్వరలోనే అర్హులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, నాయకులు భద్రు నాయక్, ఈది గణేష్, సర్దార్, రవి, రామయ్య, లక్ష్మీనారాయణ, మత్స్యశాఖ అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయడం నేరం

## అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ ముగింపు సదస్సు

## సాధన సంస్థ మండల ఇన్చార్జి అంజయ్య





**ధారూర్, నవంబర్ 20( ప్రజా దర్బార్):**
బాల్య వివాహాలు చేయడం నేరం అని స్వచ్ఛంద సాధన సంస్థ మండల ఇన్చార్జి అంజయ్య అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని కే.జీ.బీ.వీ, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నవంబర్ 14 నుండి 20వ వరకు సదన సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%% బాల్య వివాహాలపై జరిగే అనర్థలు, నష్టాల గురించి, బల కార్మికులు, బాలల అక్రమ రవాణా వంటి వాటిపై అవగాహన కల్పించారు. చిన్నతనంలో పెండిల్లు చేయడం చట్ట రీత్యం వేరం అని, పుట్టే పిల్లలు బలహీనంగా పుట్టడం, పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగలేకపోవడం వంటి అనర్థల గురించి వివరించారు. అనంతరం విద్యారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్ ఓ స్రవంతి, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాల ఐ. సి స్వప్నప్రియా, సాధన సంస్థ అధికారులు అసీమ, ప్రకాషం తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 14 వాలీబాల్ నేషనల్‌కి రిషి వర్మ ఎంపిక



**పినపాక, నవంబర్ 20, ప్రజాదర్బార్:**
2024- 25 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ జి ఎఫ్ అండర్ 14 బాలుర వాలీబాల్ నేషనల్స్ డిసెంబర్ 10 నుండి 14 వరకు వారణాసి ఉత్తర్ ప్రదేశ్ లో జరగబోయే వాలీబాల్ నేషనల్ కి కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్ ప్లేయర్ టీం కెప్టెన్ ఎల్లబోయిన రిషి వర్మ ఎంపిక అయ్యారు. తెలంగాణ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్ అండర్ 14 నవంబర్ 16 నుండి 18 వరకు చేగుంట మెదక్ జిల్లాలో జరిగిన వాలీబాల్ క్రీడలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ స్థాయికి ఎన్నికయ్యారు. రిషివర్మ పినపాక మండలం పాండురంగాపురం గ్రామానికి చెందిన గోపాల్, శ్రీదేవి దంపతుల చిన్న కుమారుడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్నాడు. నేషనల్ స్థాయికి ఎన్నిక కావడం పట్ల హెచ్ఎం లోడిగ రామారావు, ఎస్ ఓ గోపాలరావు, ఏఎస్ఓ వెంకట్ నారాయణ, పిడి సుబ్రహ్మణ్యం, పిఈటి వాలీబాల్ కోచ్ వాసు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# మూఢనమ్మకాలను పారదోలి ఆధ్యాత్మిక మార్గంలో యువత పయనించాలి

## ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సాయినాథ్ మహారాజ్



**ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 20(ప్రజా దర్బార్):**
సామాజిక సేవలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సాయినాథ్ మహారాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రధాన వీధుల గుండా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను శుభ్రం చేశారు. అనంతరం స్థానిక పశుపతినాథ్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా భాగస్వాములు కావాలని సూచించారు. రైతు ఆత్మహత్యలను తగ్గించి వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాను రాను భూగర్భ జలాలు తగ్గుతున్నాయని అన్నారు. భూగర్భ జలాల పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సమాజంలోని మూఢ నమ్మకాలను పారద్రోలి ఆధ్యాత్మిక మార్గాన్ని పెంపొందించాలన్నారు. అందరు సమానులను అనే భావనను పెంపొందించేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నత విద్యను అభ్యసించాలని దీంతో దేశం అభివృద్ధి పథంలో ప్రపంచ దేశాల కంటే ముందుంటుందన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే వివిధ రోగాలను అరికట్టవచ్చని వెల్లడించారు. ఆధ్యాత్మికం సామాజిక సేవా కార్యక్రమాలో ప్రజలను భాగస్వాములు చేస్తూ ఉన్నతమైన మార్గంలో వెళ్లేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. మహనీయుల ఆశయ సాధనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్, స్థానికులు బాయమొల్ల గంగాధర్, దపకల్ గంగాధర్, జంబుల సాయి ప్రసాద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలి

## - కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ



**కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి :**
దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఇందిరాగాంధీ దేశంలోనే ఆదర్శ నాయకురాలు ఇందిరా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేసిన ఘనత ఆమెదే పేదరిక నిర్మూలన చేసిన నాయకురాలు ఇందిరా గాంధీ బ్యాంకుల జాతీయకరణ, ఆభరణాల రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం ఇందిరా అడుగుజాడల్లో నడవాలి కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయురాలు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. మంగళవారం దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఆసియాలో అతిపెద్ద కానుక పేరుందిన కే.పి.హెచ్.బి కాలనీ లోని మలేషియన్ టౌన్షిప్ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఘనత మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఇందిరాగాంధీ ది అన్నారు. దేశంలో మరే ప్రధాని చేపట్టని విధంగా ఇందిరాగాంధీ బ్యాంకుల జాతీయ కరణ, రాజభరణాల రద్దు ఇలాంటి పథకాలతో పాటు గరీబి హటావో పేరుతో నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ని ఈ తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ సూచించారు. ఆదర్శంగా పరిపాలించిన తీరుతో పాటు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళ నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఏఎంసీ మెంబర్ ఫణీంద్ర కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకలు మైకెల్, లక్ష్మీనారాయణ, పొడుగు అప్పారావు, రంగస్వామి, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేష్మ, గిరి నాయుడు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, బాబురావు, నితీష్ గౌడ్, మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.



# నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి : కలెక్టర్ దివాకర టిఎస్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నవంబర్ 20(ప్రజాదర్బార్):**
ములుగు జిల్లాలో ఖరీఫ్ 2024-25 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తీసుకువచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ముందు ఎఫ్ ఏ క్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అట్టి ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు గాని బఫర్ గోదాముల కు గాని తరలించాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేని ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఒకవేళ చేసి అటు రైతులకు ఇటు మిలర్లను ఇబ్బందులకు గురి చేస్తే అట్టి



కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిదంగా రైస్ మిల్లర్లు, బఫర్ గోదాం ఇన్చార్జీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలకు అనుగుణంగా ఉందో లేదో పరిశీలించి దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.నాన్యత ప్రమాణాల ప్రకారం ఉన్న ధాన్యాన్ని ఎటువంటి తూకంలో కోత విదంచకుండా దిగుమతి విషయంలో రైతులకు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా తప్పనిసరిగా ధాన్యాన్ని దించుకోవాలని, లేనట్లైతే అలాంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని,అవసరం అయితే క్రిమినల్ కేసులు పెట్టేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు.. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

## మత్తు పదార్థాల నివారణకై పటిష్టమైన చర్యలు తీసుకోవాలి



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 ప్రజా దర్బార్**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణ పై పోలీసుల ఆధ్వర్యంలో అవగా హనా కార్యమాలు నిర్వహించాలని అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశా లను జారీ చేశారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధి లలోని పాఠశాలలు మరియు కళాశాలలలో విద్యార్థిని,విద్యార్థులకు మత్తు పదార్థాల విని యోగం వలన కలిగే నష్టాల గురించి అవగా హన కార్యక్రమాలను ఏర్పాటు చేసామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ మంది యువత మత్తుకు బాని సలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు.మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాధాలకు గురి కావడం చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తు న్నారని, అలాంటివారిలో మార్పు తీసుకు రావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు.గంజాయి వంటి మత్తు పదార్థా లను వినియోగించడం ద్వారా యువత భవి ష్యత్తు నాశనం కాకూడదనే సదుద్వేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా పాఠశాలలు మరియు కళాశాలలో ర్యాగింగ్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలోని అన్ని స్కూళ్లు, కళా శాలలో యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియ జేశారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా,విక్రయించినా,వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు.ఆ దిశగా పటిష్టమైన ప్రణా ళికతో జిల్లాలోని పోలీసు అధికారులు పనిచే స్తున్నారని తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసి నా వెంటనే పోలీసులకు తగు సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు.



ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
THURSDAY, 21 NOVEMBER 2024

# చలికాలం వచ్చే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు

## రాయపర్తి ఆరోగ్య కేంద్ర ఆకస్మిక తనిఖీలు



**వరంగల్ ప్రజాదర్బార్ నవంబర్ 20 :** చలికాలంలో వ్యాధులు రాకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని ముఖ్యంగా వృద్ధులకు, చిన్న పిల్లలకు, నిమోనియా, దగ్గు, జ్వరము, ముక్కు కారడము ,అస్తమ సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఎక్కువగా ఉంటుందనీ వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు ప్రజలకు సూచించారు. బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెరకవీరుడు ,మైలారం ,ఆరోగ్య ఆయుష్మాన్ మందిరన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి విజృంభిస్తున్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించి వ్యాధులకు గురికాకుండా ఉండాలని తెలిపినారు. ముఖ్యంగా వయోవృద్ధులు చిన్నపిల్లలు చలి ఎక్కువగా ఉండే రాత్రి ఉదయం పూట బయట సంచరించకూడదని ఒకవేళ వెళ్తే వచ్చేదానాన్ని పంచే దుస్తులు ధరించి వెళ్లాలని ప్రజలను కోరారు. ముక్కుకారుడు శ్వాస్ర సంబంధిత ఇబ్బందులు దగ్గు లాంటివి ఉంటే మారేలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహాయంతో తగు చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. మాతా శిశు సంరక్షణ ,సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు మొదలగు వాటికి క్షేత్రస్థాయి సిబ్బంది, వైద్యాధికారులు, పల్లె దావకాన డాక్టర్లు నిరంతరము సేవలందించి ప్రజలను ఆరోగ్యవంతులుగా ఉంచడానికి తగు ఉన్నతమైన సేవలు అందించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతం చేయాలన, ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ ధర్మమును నిర్వర్తిస్తూ సమయపాలన పాటించాలని సూచించారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ,డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# శంకర్‌పల్లిలో ఐశ్వర్య సిల్క్స్ స్టోర్‌ను ప్రారంభించిన యాంకర్ సుమ







**చేవెళ్ల నవంబర్ 20 (ప్రజాదర్బార్):** కనువిందు చేసే కంచిపట్టు చీరల ప్రత్యేక నిలయం ఐశ్వర్య సిల్క్స్ ఇప్పుడు శంకర్‌పల్లిలో అందుబాటులోకి వచ్చింది. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపల్ కేంద్రంలో షో రూమ్ ఓపెనింగ్ బుధవారం గ్రాండ్ గా జరిగింది. ప్రముఖ యాంకర్ సుమ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఐశ్వర్య సిల్క్స్ కొత్త స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే హైదరాబాద్ లోని కూకట్ పల్లి, చందానగర్ లో ఐశ్వర్య సిల్క్స్ స్టోర్స్ ఉన్నాయి. వెరైటీ కలెక్షన్లు, ఆకట్టుకునే డిజైన్లకు కేరాఫ్ అడ్రస్ ఐశ్వర్య సిల్క్స్ సాధారణ చేనేత కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నాగలక్ష్మి జొన్నగిరి దీన్ని ప్రారంభించారన్నారు. యజమాని కి సంబంధించి ఒకసారి చుస్తే నేతకు,పట్టుకు ప్రసిద్ధి పొందిన ధర్మవరంలో ఆమె జన్మించారు. చేనేత కుటుంబం కావడంతో చిన్ననాటి నుంచే ఆ ప్రభావం తనపై పడింది. అందుకే ఒక వైపు చదువుకుంటూనే.. మరోవైపు ఫ్యామిలీకి నాగలక్ష్మి చేదోడువాదోడుగా ఉంటూ వచ్చారు. వివాహం అయిన తర్వాత కూడా చేనేతను వదిలిపెట్ట లేదు దాన్నే తన వ్యాపారానికి సోపానాలుగా మలుచుకున్నారు. అలా ధర్మవరంలో నేతన్నలను ఏకతాటి పైకి తీసుకొచ్చి ఒక చిన్న పరిశ్రమను నెలకొల్పారు. ఆ విధంగా ఐశ్వర్య సిల్క్స్ కు పునాదులు పడ్డాయి. తర్వాత అది అంచెలంచెలుగా అందమైన వస్త్ర ప్రపంచంగా ఎదిగింది. మగువల మనసు దోచే సరికొత్త చీరలకు ఇది అసలైన చిరునామాగా మారింది. నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో స్టోర్ ను ఇప్పుడు శంకర్ పల్లిలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. కంచిపట్టు, ముల్ కాటన్,మంగళగిరి పట్టు, కాటన్, కాంజీవరం సిల్క్,బనారస్, పటోలా, సాఫ్ట్ పట్టు, ఫ్యాన్సీ.. ఒకటేమిటి ఎలాంటి చీరలు కావాలన్నా ఐశ్వర్య సిల్క్స్ లో దొరుకుతాయి. కస్టమర్లు వారికి నచ్చిన శారీస్ ను సరసమైన ధరలకు సొంతం చేసుకోవచ్చని వాటిని ధరించి మిగతా వారికన్నా ప్రత్యేకంగా కనిపించొచ్చనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ కౌన్సిలర్, శంకర్పల్లి మాజీ జడ్పిటిసి బీసోళ్ల సంధ్యారాణి, మాజీ ఎంపీటీసీ బీసోల్ల అశోక్ కుమార్, షో రూం యాజమాన్యం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప

**కొత్తూరు నవంబర్ 20 (ప్రజా దర్బార్):** నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయం లో బుధవారం శ్రీ శ్రీ శ్రీ గిరీషన్ సతీష్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తూరు మున్సిపాలిటీ కి చెందిన తుప్పర రాములు కుమారుడు తుప్పర రవి స్వామి శబరిమల పాదయాత్ర వెళుతున్న సందర్భంగా సుమారుగ 1000 మంది మాల ధారణ చేసిన స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద ప్రభువు తుప్పర రవి స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవాలయం లో అన్న దాన కార్యక్రమం మా కుటుంబ సభ్యులందరి సమక్షంలో నిర్వహిస్తునందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. అయ్యప్ప స్వామి కృపా మా కుటుంబ సభ్యులందరి పై ఎల్లప్పుడు ఉండాలని అయ్యప్ప స్వామి మా కుటుంబ సభ్యులందరినీ చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ వారు అన్న ప్రసాద ప్రభువు రవి స్వామి కుమారులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాతుక లక్ష్మయ్య స్వామి, వావివాలహరిజీవన్ స్వామి,దేపల్లి కుమారస్వామి గౌడ్ ,బంట్రుపు జంగయ్య గౌడ్,నవాబ్ పేట శేఖర్ ,రమేష్ స్వామి,చించేటి క్రిష్ణ గౌడ్, బి.క్రిష్ణ, తుమ్మల నర్సింలు యాదవ్,మేకం రాజు స్వామి,నిరంజన్ గౌడ్,నాట్కో శ్రీనివాస్, మాలధారిన చేసిన స్వాములు పాల్గొన్నారు.



# అనంతపద్మనాభ స్వామి జాతరకు పోటెత్తిన భక్తులు





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాదర్బార్)** వికారాబాద్ సమీపంలోని అనంతగిరి కొండల్లో కొలువుదీరిన శ్రీ అనంతపద్మనాభ స్వామి కార్తీక మాసం పెద్ద జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బుధవారం వికారాబాద్ అనంత పద్మనాభ స్వామి ఆలయానికి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం సందర్భంగా ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టుకు దీపారాధన నిర్వహించి భక్తి చాటుకున్నారు. కార్తీకమాసంలో స్వామివారికి పూజలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. భక్తులు స్వామివారికి తలనిలాలు సమర్పించారు .అనంతరం భక్తులు సహపంక్తి భోజనాలు చేశారు. జాతరలో వెలిసిన ఆటవస్తువులలో చిన్నారులు పెద్దలు కలిసి ఆడారు.



# గోవిందరాజుల గుట్ట అక్రమాలను తొలగించండి

## వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్‌కు వినతి పత్రం అందజేత



**వరంగల్ ప్రజాదర్బార్ నవంబర్ 20** చరిత్ర ప్రసిద్ధిగాంచిన నగరం నడిబొడ్డున ఉన్న శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయానికి చెందిన భూమిని ఆక్రమించిన నిర్మాణాలను తొలగించాలని కోరుతూ ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, అభివృద్ధి కమిటీ సభ్యులు గొంతి మోహన్ రెడ్డి,బుధవారం వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇక్బాల్ నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్యాక్రాంతమైన దేవాలయ భూమిని తిరిగి దేవాలయానికి అందే విధంగా ప్రయత్నం చేయాలని వారు తాసిల్దారును కోరారు. వినతి పత్రం అందుకున్న తాసిల్దార్ ఇక్బాల్ స్పందిస్తూ గోవిందరాజుల గుట్టకు సంబంధించిన సర్వే నం. 15/2 గతంలోనే సర్వే నిర్వహించడం జరిగిందని ఆ సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలను అతి త్వరలో వెల్లడిస్తామని అన్యాక్రాంత మైన 5 ఎకరాల 25 గుంటల భూమి త్వరలో దేవాలయానికి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ దేవాలయం ప్రధాన అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఎమ్మార్వోను సత్కరించారు.

# శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ నిర్మాణ భూమి పూజ



**మెట్పల్లి నవంబర్ 20 (ప్రజా దర్బార్ ప్రతినిధి)** జగిత్యాల జిల్లా మెట్టుపల్లిలో బుధవారం రోజున శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమంశ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విద్యారణ్య భారతి స్వాముల వారి దివ్య మంగళ కర కమలములచే నూతన దేవాలయ ప్రతిష్ట నిర్మాణ పనులు ప్రారంభించారు పూజా కార్యక్రమంలో పద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం దంపతులు పురోహితులు పాల్గొని ప్రతిష్ట కార్యం నిర్వహించారు.



అనంతరం విద్యారణ్య భారతి స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ మన కుటుంబంలో చిన్న పిల్లలకు భక్తి భావం పెంచాలని రోజు కుంకుమ పెట్టాలని ఆడపిల్లలకు గాజులు తొడగాలని మన దగ్గరలో ఉండే ఆలయం తీసుకెళ్లి భక్తి భావం అలవాటు చేయాలని మన హిందూ సనాత ధర్మం యొక్క గొప్పతనం అవగాహన కల్పించాలని గురువుల పట్ల గౌరవం పెంపొందించే విధంగా దీనికి ప్రతి తల్లిదండ్రులు బాధ్యత వహించాలని సనాత ధర్మాన్ని కాపాడాలని అలాగే ప్రతి ఒక్కరూ సనాతన ధర్మం కోసం దగ్గర్లో ఉండే దేవాలయము వెళ్లి రెండు నిమిషాలు దైవ దర్శనం చేసుకోవాలని వారికి అన్ని విధాలా శుభాలు జరుగుతాయని అన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుపద్మశాలి పట్టణ అధ్యక్షులు ధ్యావన పెల్లిరాజారాం, ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం నాగరాజు, గుంటుక గౌతమ్,ప్రధాన కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ. కోశాధికారి భాస్కర్, పట్టణ 20 వార్డుల పద్మశాలి సంఘాల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# మక్తమాధారం -ఇబ్రహీం పట్నం బస్సు ప్రారంభం




**కడ్తాల్ ప్రజాదర్బర్ ప్రతినిధి నవంబర్ 20:** కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామం నుంచి ఇబ్రహీం పట్నం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు ఆర్టీసీ అధికారులను కోరడంతో ఇబ్రహీం పట్నం డిఎం స్పందించి ప్రజల సౌకర్యం కోసం బుధవారం బస్సులను ఏర్పాటు చేశారు. నూతన బస్సులను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముదిరాజ్, మాజీ సర్పంచి సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, విలేకరి రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తమాధారం గ్రామం నుంచి నిత్యం విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీల కోసం ఇబ్రహీం పట్నం వెళ్తారని విద్యార్థులతో పాటు ప్రజలకు సౌకర్యం ఏర్పాటు కోసం మక్తమాధారం గ్రామం నుంచి ఇబ్రహీం పట్నం వరకు మూడు ట్రిప్పులు బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామం నుంచి ఉదయం 5:15, 6:30, 10:00గంటలకు బస్సులు బయలు దేరుతావని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహా గౌడ్, జంగయ్య, యాదగిరి, బండి శ్రీనివాస్, మహేందర్, నగేష్, చెన్నయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

Publisher, Printer, Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad-39 Medchal Malkajgiri District, Telangana State., RNI No. 52925/94, EDITOR : GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax : 040-27201814, Cell: 9440391525, E-mail : prajadarbar94@gmail.com